సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 10 సెప్టెంబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 210





వివాహ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

"శతమానం భవతి శతాయు:
పురుషశ్శతేంద్రియ ఆయుష్యేవేంద్రియే
ప్రతితిష్ఠతి"
నాటి సీతారాములు
ప్రజలను కన్నబిడ్డలుగా
భావించి రామరాజ్యం స్థాపిస్తే....
వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి
ప్రజాజీవితంలో మమేకమవుతూ
సువిశాల తెలుగుదేశం కుటుంబాన్ని
కంటికి రెప్పలా కాపాడుకుంటూ
వస్తున్న మా చంద్రన్న దంపతులకు

43వ వివాహ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ

కుటుంబ సభ్యులు


## అరేయ్ బ్రోకర్... మగాడివైతే మా అధినేతలను

# టచ్ చేసి చూడు!



- నువ్వు లారీక్లీనర్ గాడివి... లోకేష్ తో నీకు పోలికేమిటి?
- బ్రోకర్లను పంపడమెందుకు జగన్ రెడ్డీ... నేరుగా నువ్వేరా!
- గూగుల్ సెర్చిలో జగన్ నెం.1 420 అని ఎందుకు వస్తోంది?
- మూడేళ్లుగా 3ఇటుకలు పెట్టనివారు విశాఖను రాజధాని చేస్తారా?
- 2024 నాటికి ఎకరం 18 కోట్లని తాకట్టుపెట్టి లోన్ తెచ్చింది ఎవరు?
- ఆడవాళ్లను రోడ్లవెంట పంపి రాజకీయం చేసిందెవరు?
- హైదరాబాద్ ఎయిర్ పోర్టు భూములపై సిబిఐ కేసు వేసిందెవరు?
- కోర్టులకు వెళ్లకుండా సాకులతో తప్పించుకు తిరుగుతున్నదెవరు?

4,5

జాతీయం



6

కాంగ్రెస్ నాయకత్వంపై

## గందరగోళం లేదు

అంతర్జాతీయం



7

భారత్ పత్తిమార్కెట్‌కు

## బంగారు ఘడియలు

# మహాపురుషుడి మైలురాళ్లు



## బహుళార్ధ సాధక ప్రాజెక్టు శ్రీరామ్‌సాగర్

సాగునీటి అవసరాల కోసం నిర్మాణమైన శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో 36 మెగావాట్ల జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించిన దార్శనికుడు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## అన్నగారి కేబినెట్

1994 లో రెవెన్యూ మరియు ఆర్థిక శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


నందమూరి తారక రామారావు
రేపవలు రెక్కలు ముక్కలు
చేసుకున్నా కన్నపట్టికి
పట్టెడన్నం పెట్టుకో నోచని
పేదల పిల్లల కోసమే
ఉచిత మధ్యాహ్న భోజన పథకం.
#100YearsOfNTR #NTRLivesOn


పాదయాత్ర హామీ
ఏమైంది జగన్ మోసపు రెడ్డి ?
తేది : 31-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, పలాస
హామీ : 1. పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం
2. 200 పడకల కిడ్నీ ఆసుపత్రి
88
95% హామీల అమలు అంటే ఇదేనా?
రూ.10 వేల పింఛను.. ప్రత్యేక ఆస్పత్రి
పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో వేలాది మంది కిడ్నీ బాధితులు ఉన్నారు. వారిలో 370 మందికే రూ.2,500 చొప్పున పింఛను ఇస్తున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధితులందరికీ నెలకు రూ.10 వేల చొప్పున పింఛను అందిస్తాం. పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పుతాం. 200 పడకల కిడ్నీ ప్రత్యేక ఆస్పత్రిని రెండేళ్లలో అందుబాటులోకి తెస్తాం.
నేడు
పలాసలో పరిశోధన కేంద్రం,
ఆసుపత్రి మాటలకే పరిమితం
- డయాలసిస్ రోగులకు
సాయం చేయడంలో నిర్లక్ష్యం
మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

## అరేయ్ బ్రోకర్... మగాడివైతే మా అధినేతలను

# టచ్ చేసి చూడు!

- నువ్వు లారీక్లీనర్ గాడివి... లోకేష్‌తో నీకు పోలికేమిటి?
- బ్రోకర్లను పంపడమెందుకు జగన్ రెడ్డీ... నేరుగా నువ్వేరా!
- గూగుల్ సెర్చిలో జగన్ నెం.1 420 అని ఎందుకు వస్తోంది?
- మూడేళ్లుగా 3ఇటుకలు పెట్టని వారు విశాఖను రాజధాని చేస్తారా?
- 2024నాటికి ఎకరం 18కోట్లని తాకట్టుపెట్టి లోన్ తెచ్చింది ఎవరు?
- ఆడవాళ్లను రోడ్లవెంట పంపి రాజకీయం చేసిందెవరు?
- హైదరాబాద్ ఎయిర్ పోర్టు భూములపై సిబిఐ కేసు వేసిందెవరు?
- కోర్టులకు వెళ్లకుండా సాకులతో తప్పించుకు తిరుగుతున్నదెవరు?



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తాను చేసే అడ్డగోలు పరిపాలన, దోపిడీపై జనం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని నివేదికలు అందినప్పుడల్లా అసలు విషయాన్ని పక్కాదారి పట్టించేందుకు 420 ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించే ఆయుధం పెంపుడు కుక్కలతో ఎదురుదాడి. తాజాగా తాడేపల్లి ప్యాలెస్ బ్రోకర్, పెంపుడుకుక్క కొడాలి నాని మరోమారు మీడియా ముందుకు వచ్చి పార్టీ అధినేతలపై అవాకులు,చెవాకులు పేలాడు. మనిషిరూపంలో ఉన్న మానవమృగం కొడాలి నాని నోటికి...పబ్లిక్ పాయిఖానా పెద్ద తేడా ఏమీ లేదన్న విషయం రాష్ట్రప్రజలందరికీ తెలిసిందే. ఇలాంటి వెదవలుంటారని తెలిసే చెప్పుతినెడి కుక్క చెరకు తీపెరుగునా అని ఒక మహనీయుడు దశాబ్దాల క్రితమే ఒక పద్యంలో రాశాడు. తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన ఒక రాజకీయ పార్టీ. అందుకోసమే మూడేళ్లుగా ముఖ్యమంత్రి తన పెంపుడుకుక్కలతో అడ్డమైన మాటలు మాట్లాడిస్తున్నా ఓపిగ్గా విన్నాం. కొడాలి నాని లాంటి వైసిపి కుక్కలు సభ్యతమర్చి వాగే వాగుడుతో మా ఓపిక కూడా నశించింది. కుక్కకాటుకు చెప్పుదెబ్బ మాత్రమే విరుగుడుగా గుర్తించి వారి పద్ధతిలోనే సమాధానం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సమయంలో కూడా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలే మాకు స్ఫూర్తి. "నిజంకూడా ప్రతిరోజూ ప్రచారంలో ఉండాలి లేకుంటే అబద్ధం నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నే కాదు ప్రపంచాన్నే నాశనం చేస్తుంది." అందుకే వైసిపి కార్యాలయం వేదికగా కొడాలి అనే నిశాని వెదవ మాట్లడిన ప్రతిమాటకు సమాధానం చెప్పే తీరుతాం.

### ఆంధ్రప్రదేశ్‌లో 420 ఎవరు?

సంస్కారహీనుడైన కొడాలి నాని పదేపదే చంద్రబాబునాయుడును ఉద్దేశించి 420 అని తూలనాడాడు. అసలు ఎవరు 420 అనే విషయాన్ని తెలుసుకోవడానికి పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. హు ఈజ్ 420 అని గూగుల్ సెర్చ్ లోకి వెళ్లి కొడితే జగన్ రెడ్డి 420 ఇన్ ఇండియా అని టక్కున వచ్చేస్తుంది. ఇంతకంటే పెద్దగా సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. **(YS Jagan is no.1 420 in India, Tells Google Search).**

### కేసులకు హాజరుకాకుండా బెయిల్‌పై తిరుగుతున్నది ఎవరు?

కొడాలి నాని డ్రైనేజి నోటితో పాదయాత్రకు కోర్టు ద్వారా అనుమతిపొందిన రైతులను ఉద్దేశించి 420 లు, దొంగలు, కోర్టులకెళ్లి బెయిల్ తెచ్చుకునే వాళ్లు... కోర్టులకెళ్లి పాదయాత్రలకు అనుమతి తెచ్చుకున్నారని అంటున్నాడు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్ల ప్రజాధనాన్ని దోచేసి 16నెలలు చిప్పకూడు తిని ప్రస్తుతం బెయిల్ పైనే ఉంటూ వాయిదాలకు హాజరు కాకుండా బెయిల్ పై తిరుగుతన్నది ఎవరూ ఈ రాష్ట్ర ప్రజలకే కాదు. యావత్ దేశ ప్రజానీకానికి అందరికీ తెలుసు. అడ్డగోలుగా ఎదురుదాడి చేసినంత మాత్రాన వాస్తవాలను, చరిత్రను మరుగునపెట్టలేరు.

### అమరావతి రైతులను మోసగించింది ఎవరు?

చంద్రబాబు అమరావతి రైతులను మోసగించి... ఆశల పల్లకి ఎక్కించి 30,40లక్షల రూపాయలు ఉండే పొలాలను కోట్లు పలుకుతాయని చెప్పి మభ్యపెట్టి తీసుకొని మోసగించాడని పిచ్చికుక్క కొడాలి నాని వాగుతున్నాడు. వాస్తవమేమిటంటే రాజధానికోసం సేకరించిన భూములను... ప్రభుత్వాన్ని నడపడానికి రోజువారీ ఖర్చులకు కూడా డబ్బుల్లేని దివాలాస్థితిలో ఒకవైపు మూడురాజధానులు అంటూనే అమరావతిని అభివృద్ధి చేస్తామని చెప్పి భూములను తాకట్టు పెట్టి రూ.4వేలకోట్లు అప్పుచేసింది దిక్కుమాలిన జగన్ రెడ్డి ప్రభుత్వం. అమరావతి భూములు భవిష్యత్తులో ఎకరా 17కోట్లు పలుకుతాయని బ్యాంకులకు అఫిడవిట్ ఇచ్చి మరీ అప్పులు తెచ్చారు. బహుశా పెద్దగా అక్షరజ్ఞానం లేని నిశాని కొడాలి నానికి ఈ విషయం తెలియకపోవచ్చు.

### అమరావతికి రూ.2లక్షల కోట్లు ఎక్కడినుంచి తేవాలి?

అమరావతికి రెండు లక్షల కోట్లు కావాలి, ఎక్కడి నుంచి తేవాలని అంటున్న పనికిమాలిన సన్నాసి కొడాలి నాని అధికారంలోనే ఉన్నారు కనుక అమరా వతి నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిందో ఒకసారి రికార్డులు తెప్పించుకొని చూడాలి. అమరావతిలో సుమారు 10వేలకోట్ల రూపాయల పనులు జరిగితే రూపాయి కూడా ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేయలేదు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రాబోయే 15ఏళ్లలో రాజధాని ప్రాంతంలో రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెట్టాల్సింది కేవలం రూ.12వేల కోట్లుమాత్రమే. అమరావతి రాజధాని స్వయం సమృద్ధ ప్రాజెక్టు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చుచేయాలన్న వాదన కేవలం అవగాహన రాహిత్యం, ప్రజలను తప్పుదారి పట్టించడానికే. రాజధాని మొత్తం గ్రాఫిక్స్ అంటున్న సన్నాసి మూడేళ్లుగా ఎక్కడ కూర్చుని పాలిస్తున్నాడు? చంద్రబాబు నాయుడు కట్టించిన బిల్డింగుల్లో కూర్చుని, తిరిగి అదే వ్యక్తిపై విమర్శలు చేయడానికి సిగ్గుండాలి.

### విశాఖ అభివృద్ధి అంటే స్టీల్ ప్లాంటు, భూములు అమ్మేయడమా?

విశాఖపట్నం రాజధాని చేస్తామని మాట్లాడుతున్న ఒకప్పటి లారీక్లీనర్ కొడాలీ.. విశాఖ అభివృద్ధి కోసం మూడేళ్లుగా నువ్వు, మీ నాయకుడు ఏం గడ్డిపీకుతున్నారు. మూడేళ్లుగా విశాఖలో మూడు ఇటుకలు కూడా పెట్టని మీ చీటింగ్ మాటల వెనుక అంతర్యాన్ని విజ్ఞులైన విశాఖ ప్రజలు ఇప్పటికే గమనించారు. విశాఖ ఇప్పటికే అభివృద్ధి చెందిన నగరం. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు నాయుడు విశాఖలో ఐటీ, పరిశ్రమల ఏర్పాటుతో ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దారు. రాష్ట్రం బాగుపడాలంటే.. అభివృద్ధిని విస్తరించాలి. అంతేగానీ రాజధానుల్ని చెరో మూలకు ఒక్కోటి పంపిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదు అనే కనీస జ్ఞానం కూడాలేని మాట్లాడటం సిగ్గుచేటు. విశాఖను అభివృద్ధి చేయడమంటే... విశాఖ నగరానికే తలమానికంగా ఉండే విశాఖ స్టీల్స్‌ను అమ్మడమా? విశాఖకు మణిహారంలా ఉండే రుషికొండను ధ్వంసం చేయడమా? విశాఖలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల్ని అప్పుల కోసం తాకట్టు పెట్టడం అభివృద్ధి చేయడమా? విశాఖ నగరానికి పులివెందుల రౌడీల్ని తీసుకెళ్లి భూకబ్జాలు, బెదిరింపులు, హత్యలు చేయడమా?

### హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును అభివృద్ధి చేసింది ఎవరు?

హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి భూ సేకరణ చంద్రబాబు హయాంలో జరగలేదని, ఆయన పాత్ర ఏమీ లేదని మానవమృగం కొడాలి నాని వెర్రికూతలు కూస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వంతో రెండు సంవత్సరాల పాటు సమన్వయం చేసి 5వేల ఎకరాలు భూసేకరణ చేసి, ఆ విమానాశ్రయానికి దారి చూపిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు. అధికారిక రికార్డులను ఎవరూ మార్చలేరు. చదువుతో పాటు సంస్కారం లేని నువ్వు ఎవరైనా చదువు వచ్చిన వారివద్దకు వెళ్లి సంబంధిత రికార్డుల్లో ఏముందో తెలుసుకుంటే మంచిది. వైఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీబీఐ విచారణ జరిపి, ఇందులో చాలా అవకతవకలు జరిగాయని పిల్లిమొగ్గలు వేసి అభాసుపాలయ్యాడు. విమాశ్రయం నిర్మాణానికి చంద్ర బాబు చేసిన కృషి కి చరిత్ర సాక్ష్యం. అది తెలియని కొడాలి లాంటి మూరు?లు ప్రజల ముందు క్రొత్త కథలు చెప్పి నమ్మించాలని ప్రయత్నం చేస్తున్నారు.

# బతుకు బండికి లోకేష్ అండాదండ!

## చిరువ్యాపారులకు యువనేత ఆసరా




మంగళగిరి: నీటిలో పడిన చీమకు గడ్డిపోచ ఆసరా. అది గడ్డిపోచే కానీ, చీమ ప్రాణాలు కాపాడేది అదే. జీవనసమరంలో పేదలు, దిగువ మధ్యతరగతి జీవులు తమ కుటుంబాల్ని పోషించుకునేందుకు నానా అగచాట్లు పడుతుంటారు. రోడ్ల పక్కన గోనెసంచులు పరుచుకుని ఆకుకూరలో,కాయగూరలో,పండ్లో అమ్ముతూ జీవనంసాగిస్తారు. మరికొందరు ఒక కట్టెల పొయ్యి పెట్టుకుని టిఫిన్లు వేసుకుని జీవనోపాధి పొందుతున్నారు. చెట్ల కింద, దుకాణాల అరుగుల వద్ద ఇస్త్రీ చేసుకుని కాలం గడిపే వాళ్లూవున్నారు. తమ కుటుంబాన్ని పోషించుకునే పని చేతిలో ఉంది. లేనిదల్లా చిన్నషెల్టర్. తాము ఎండకి ఎండకుండా, వానకి తడవకుండా,సరుకు పాడవకుండా సౌకర్య వంతంగా పనిచేసుకునేందుకు తోపుడు బండ్లు అనుకూలంగా



వుంటాయి. అయితే అవికొనే స్థోమత వీరికి లేదు. అద్దెకి తీసుకుంటే సంపాదించిన దాంట్లో సగం అద్దెకి పోతే ఇంకేమి తినడానికి మిగలదు. రోడ్లపై గతుకుల్లాగే సాగుతున్న వీరిబతుకులకు నారా లోకేష్ రూపంలో ఆసరాదొరికింది. తమకాళ్ల మీద తాము నిలబడుతూ ఉపాధి పొందుతున్న బడుగుజీవులకు తోడ్పాటు అందించాలని లోకేష్ అనుకున్నారు.సొంత సొమ్ముతో తోపుడు బండ్లను చేయించి అందించడం ప్రారంభించారు. కాయగూరలు అమ్మేందుకు వీలుగా ఒక మోడల్ బండి, ఇస్త్రీ చేసేందుకు అనువైనది మరో మోడల్ బండి,టిఫిన్ బండి ఇలా వారివారి అవసరాలకు అనుగుణంగా,నాణ్యంగా బండ్లు చేయించి అంద జేయిస్తున్నారు. ఇప్పటివరకూ పండ్లు,కూరగాయలు, ఇతరత్రా సామాన్లు అమ్మేవాళ్లకు 157తోపుడు బండ్లు అందజేశారు. 14ఇస్త్రీ బండ్లు పంపిణీ చేశారు. టిఫిన్ స్టాళ్ల కోసం 8బండ్లు, వికలాంగులకి 13 ట్రైసైకిళ్లు నారా లోకేష్ అందజేశారు.ఒకరికి బడ్డీకొట్టు చేయించిఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో నారా లోకేష్ పంపిణీ చేసిన తోపుడు బండ్లు శుభకరమైన పసుపు రంగుతో స్వాగతంపలుకుతున్నాయి. ఉపాధికాంతులు వెదజల్లుతున్నాయి. లబ్దిదారుల మోముల్లో చిరు నవ్వులు చిందుతున్నాయి. ఒక బండి చేయించుకునే ఆర్థిక స్థోమత లేనివారు నారా లోకేష్‌ని కలిసి విన్న వించినా, మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాల యం (ఎంఎస్ఎస్ భవన్)కి దరఖాస్తు ఇస్తే చాలు. బండి కావాలని అడిగేవారి కులం, మతం, ప్రాంతం చూడరు కానీ వారు పేదలో కాదో పరిశీలిస్తారు. పేద లైతే చాలు బండిని ఆకర్షణీయంగా తయారు చేసి అందిస్తారు.వివిధరకాల ఉపాధికి సాయంగా నిలిచిన 200కి పైగా తోపుడు బండ్లు ఆయా కుటుంబాలకి ఆసరాగా నిలుస్తున్నాయి. మరో 400బండ్లు సిద్ధం అవుతున్నాయి. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అందిస్తున్న ఆసరాతో తమ బతుకు బండి ఇలా సాగుతోందంటున్నారు లబ్ధిదారులు.









# అరేయ్ బ్రోకర్... మగాడివైతే మా అధినేతలను టచ్ చేసిచూడు!

## హైదరాబాద్ ఆ అయిదునగరాల సరసన చేరిందా?

స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి 75సంవత్సరాల్లో బెంగుళూరు, చెన్నయ్, కోల్ కతా, ముంబయ్, డిల్లీలు మెట్రోపాలిటన్ నగరాలుగా ఉన్నాయి. హైదరాబాద్ వాటిని మించి ఏమైనా సాధించిందా? అని పిచ్చికుక్క కొడాలి అడ్డగోలుగా వాగుతున్నాడు. చంద్రబాబు నాయుడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించారన్నది అక్షర సత్యం. ఎన్నో లక్షల మధ్యతరగతి కుటుంబాల తల రాతలు మార్చి... లక్షల మంది యువతీ యువకుల భవిషత్తుని తీర్చిదిద్ది.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వైపు అడుగులు వేయించిన "సైబర్ టవర్స్"కు 23 సెప్టెంబర్, 1998 తేదీన చంద్రబాబు హయాంలో ప్రారంభోత్సవం జరిగింది. నాడు సైబరాబాద్ చంద్రబాబునాయుడు వేసిన మొక్క ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఎదిగి లక్షలాదిమంది యువత తలరాతలు మార్చింది. 2021-22లో తెలంగాణాలో ఐటి టర్నోవర్ రూ.1.45లక్షల కోట్లు. దీనికి చంద్రబాబు నాయుడు విజన్ కాం ణం కాదా? క్యాసినోలు, క్యాబరేలు, పేకాటలే పరిశ్రమగా భావించి నీ నిశాని బుర్రకు ఇది అర్థం కాకపోవడంలో వింతేమీలేదు.



## ఆడవాళ్లను అడ్డుపెట్టుకునే వారిది ఒక బతుకేనా?

పిచ్చికుక్క కొడాలి నాని ఈరోజు ఉదయం నుంచి వివిధ సందర్భాల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేష్‌లపై తప్పుడు మాటలతో విషం చిమ్మున్నాడు. ఆడవాళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేసేవారిది ఒక బతుకేనా అని ఒకచోట మాట్లాడాడు.

ఎస్... పనికిమాలిన వెదవ కొడాలి నానికి మేము అదే చెబుతున్నాం. మీ నేత సిబిఐ, ఈడి కేసుల్లో 16నెలలు జైలులో ఉండి చిప్పకూడు తినే సమయంలో తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల, భార్య భారతిని రోడ్లవెంట తిప్పి రాజకీయం చేసింది ఎవరు? మా ఇళ్లకు వచ్చి దాడి చేస్తే లోకేష్ ను ఇంటికివచ్చి కొడతానని అంటున్నాడు. మేం సవాల్ విసు రుతున్నాం. నువ్వు నిజమైన మగాడివే అయితే పార్టీ అధినేత చంద్రబాబునాయుడును గానీ, యువనేత లోకేష్ ను గానీ ఒకసారి టచ్ చేసి చూడు. ఆ తర్వాత ఏమవుతుందో 60లక్షల పసుపు సైన్యం మీకు 70ఎంఎంలో చూపిస్తుంది.

## జాతీయం
NATIONAL NEWS

# కాంగ్రెస్ నాయకత్వంపై గందరగోళం లేదు

## అధ్యక్ష పదవిపై స్పష్టత ఉంది: రాహుల్ గాంధీ



కన్యాకుమారి: కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై తన మనసులో ఎలాంటి గందరగోళం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. భారత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం కన్యాకుమారి జిల్లా పులియూర్‌కురిచికి చేరుకున్న ఆయన అక్కడ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సంబంధించి తాను ఏమి చేయాలో తన మనసులో స్పష్టంగా నిర్ణయించుకున్నట్లు చెప్పా రు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికల విషయమై ఓ విలేకరి ప్రస్తావించగా, ఎన్నికలు జరుగుతాయని, తాను అధ్యక్షుడిని అవుతానా లేదా అన్నది ఎన్నికలు జరిగినప్పుడు తెలుస్తుందన్నారు. అందువల్ల అప్పటి వరకు వేచి ఉండమని చెప్పారు. తాను పోటీ చేయక పోతే ఎందుకు పోటీ చేయలేదో అప్పుడు చెబుతాన న్నారు. నవంబర్ 17న కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే.

తాను భారత్ జోడో యాత్రకు నాయకత్వం వహిం చడం లేదని, కేవలం యాత్రలో పాలుపంచుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ యాత్ర తనకు వ్యక్తిగతంగా కూడా చాలా మంచి అనుభవమని, అందువల్లే ఈ యాత్రలో పాల్గొనాలని అనుకున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలను చూడటం, ఆలోచించడం వల్ల కొంత అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. నాలుగు నెలల తరువాత తాను కొంచం తెలివిగా వ్యవహరిస్తానని చెప్పారు.

### ప్రజలతో మమేకమవడానికే భారత్ జోడో యాత్ర

ప్రజలతో మమేకమవడానికే తాను భారత్ జోడో యాత్ర చేస్తున్నట్లు రాహుల్ గాంధీ చెప్పారు. బీజేపీ-ఆరెస్సెస్ వల్ల జరిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం కూడా దేశవ్యాప్తంగా ఈ యాత్రను నిర్వహి స్తున్నట్లు తెలిపారు.

దేశంలోని అన్ని వ్యవస్థలు ఇప్పుడు బీజేపీ నియంత్రణలో ఉన్నాయన్నారు. ప్రతిపక్షాలపై ఒత్తిడి తెచ్చేందుకు వ్యవస్థలను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. కాగా, రాహుల్ గాంధీ మూడో రోజు భారత్ జోడో యాత్రను ఉదయం తమిళనాడులోని తిరునల్వేలిలో ఉన్న స్కాట్ క్రిస్టియన్ కాలేజ్ నుంచి ప్రారంభించారు.

## 11న క్వీన్ ఎలిజబెత్-2 గౌరవార్థం జాతీయ సంతాప దినం



న్యూఢిల్లీ: దివంగత క్వీన్ ఎలిజబెత్-2 గౌర వార్థం ఈనెల 11న జాతీయ సంతాప దినంగాపా టించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణ యించింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మం త్రిత్వశాఖ శుక్ర వారం ట్వీట్ చేసింది. వృద్ధాప్య సమస్యలతో ఆమె గురువారం మధ్యాహ్నం స్కాట్లాండ్‌లోని బల్మోరా కేజిల్‌లో కన్నుమూసిన విషయం తెలిసిందే.

కాగా, క్వీన్ ఎలిజబెత్-2 అంత్యక్రియలు పూర్త యిననాటి నుంచి ఏడు రోజులపాటు బ్రిటన్ రాయల్ ఫ్యామిలీ సంతాప దినాలుగా పాటిస్తుంది. అయితే, ఆమె మృతదేహానికి అంత్యక్రియలు ఎప్పు డు జరుగుతాయో అధికారికంగా ప్రకటించ లేదు. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం ఆమె మరణిం చిన 11 రోజులకు అంత్యక్రియలు జరుగుతాయి. ఆమె మరణం తరువాత పెద్ద కుమారుడు ప్రిన్స్ చార్లెస్ రాజుఅయ్యారు. అయితే, శనివారం అధికా రికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# అల్పపీడనంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

న్యూఢిల్లీ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల దేశంలోని పలు రాష్ట్రాల్లో గాలులతో కూడిన భారీవర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అల్పపీడనం రానున్న 36 గంటల్లో ఉత్తర ఆంధ్ర ప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని పశ్చిమ-మధ్య, ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళా ఖాతం మీదుగా మరింత తీవ్రం గా మారే అవకాశం ఉందని పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో గంటకు 45 కిలోమీటర్ల వేగం తో గాలులు వీస్తాయని తెలిపిందది. మత్స్య కారులు చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చ రికలు జారీ చేసింది. భారీ వర్షాల వల్ల కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూ రు నగరం ఇప్పటికీ వరదనీటిలోనే ఉంది. మహా రాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఒడిశా, జార్కండ్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తాయని పేర్కొం ది. భారీవర్షాల వల్ల మహారాష్ట్రలోని ఉల్లాస్ నగర్, నెహ్రూచౌక్ ఖేమాని, మయూర్ హెూటల్, ఉల్లాస్ స్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో వరదనీరు వచ్చి చేరింది. గణేశ్ విగ్రహ మండపాల్లోకి నీరు చేరింది. రాయగడ, రత్నగిరి, సింధూర్గ్ జిల్లాల్లో వచ్చే మూడు రోజులు భారీవర్షాలు కురుస్తాయని ఆశాఖ తెలిపింది. జార్కండ్ రాష్ట్రంలో ఈనెల 11న భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వచ్చే 48గంటల్లో తుపానుగా మారే అవకా శం ఉందని, దీని వ్లల భారీవర్షాలు కురుస్తా యని రాంచీ వాతావరణ శాఖ అధికారి అభిషేక్ ఆనంద్ తెలిపారు.



### బెంగళూరులో పడవ ప్రయాణం

కర్ణాటక రాష్ట్రంలో కొద్ది రోజులుగా కురుస్తున్న భారీవర్షాల వల్ల బెంగళూరు మహానగరం అతలా కుతలమైంది. నగరం లోని కొన్ని ప్రాంతాల ప్రజలు పడవల్లో ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది. మాజీ సీఎం సిద్ధరామయ్య పడవలో ఎకోస్పేస్ లేఅవుట్‌కు వెళ్లి వరద బాధితులను పరామర్శించారు.




# భారత్ పత్తిమార్కెట్‌కు బంగారు ఘడియలు

◆ ఇండియా నుంచి పత్తిదిగుమతులకు అనుమతించండి ◆పాక్ ప్రభుత్వానికి పాకిస్థాన్ ట్రేడ్ బాడీ వినతి



భారతదేశం నుండి పత్తి దిగుమతులను అనుమతించావలి పాకిస్తాన్ ట్రేడ్ బాడీ పాకిస్తాన్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. వరదల కారణంగా పాకిస్తాన్లోని పత్తి పంటలో మొత్తం 25% దెబ్బతిందని, పాకిస్తాన్‌లో ముడిసరుకు కొరత ఏర్పడే అవకాశం ఉందని ఒక నివేదిక తెలిపింది. వినాశకరమైన వరదల తరువాత పాకిస్తాన్ టెక్స్‌టైల్ పరిశ్రమ తీవ్రమైన గడ్డుపరిస్థితులను ఎదుర్కొంటోంది. భారతదేశం నుండి పత్తి దిగుమతులను అనుమతించాలని పాక్ వాణిజ్య సంస్థ షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని సంప్రదించారు.

సింధ్, పంజాబ్‌లలో పత్తి ఉత్పత్తిదారులు నష్టపోయిన నేపథ్యంలో పాకిస్తాన్ టెక్స్‌టైల్ ఎగుమతిదారుల సంఘం జౌళిపరిశ్రమ అవసరాలు తీర్చడానికి వాఘా ద్వారా భారతదేశంతో వాణిజ్యాన్ని ప్రతిపాదిస్తున్నట్లు డాన్ వార్తాపత్రిక నివేదించింది.

ఇదిలావుండగా...పాకిస్తాన్ ప్రభుత్వం విత్తన కంపెనీలతో చర్చలు జరిపి స్థానిక మార్కెట్‌లోకి అత్యాధునిక పత్తి విత్తనాలను ప్రవేశపెట్టడానికి వీలు కల్పించే కమిటీని ఏర్పాటు చేసింది.

పత్తి పంటల దిగుబడి, విస్తీర్ణం పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలను సమీక్షించి, స్టేక్ హోల్డర్లతో సంప్రదింపులు జరిపేందుకు జరిగిన కీలక సమావేశంలో కమిటీ ఏర్పాటుపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు నివేదిక పేర్కొంది. "మా డిమాండ్లలో ఒకదాన్ని పరిశీలించడానికి మేము ఆర్థిక మంత్రి మిఫ్తా ఇస్మాయిల్‌ను సంప్రదించాము" అని పాకిస్తాన్ టెక్స్‌టైల్ ఎగుమతిదారుల సంఘం(పిటిఇఎ)చీఫ్ ఖుర్రం ముఖ్తార్ డాన్‌తో చెప్పారు. ముఖ్తార్ తెలిపిన వివరాల ప్రకారం పత్తి డిమాండ్ యొక్క వాస్తవ లెక్కలు సెప్టెంబర్ 15 తర్వాత తయారవుతాయి."మేము భారతదేశం నుండి 2.5మిలియన్ బేళ్లను దిగుమతి చేసు కోవలసి ఉంటుంది," అని ముక్తార్ పేర్కొన్నారు. గత నెలలో, దేశంలో రికార్డుస్థాయిలో వరదలు సంభవించిన నేపథ్యంలో పాకిస్తాన్ భారత్‌తో వాణిజ్యాన్ని పునరుద్ధరించాలని చూస్తోందని నివేదికలువెలువడ్డాయి. భూ సరిహద్దు ద్వారా భారత్ నుంచి దిగుమతులను అనుమతించాలని అంతర్జాతీయ ఏజెన్సీలు ఆదేశ ప్రభుత్వాన్ని సంప్రదించాయని పాక్ ఆర్థికమంత్రి మిఫ్తా ఇస్మాయిల్ తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, సరఫరా కొరతస్థితిని అంచనా వేసిన తర్వా త, దాని సంకీర్ణ భాగస్వాములు మరియు ముఖ్యమైన స్టేక్ హోల్డర్లతో సంప్రదించిన మాత్రమే దానిని పరిగణించవచ్చని పాకిస్తాన్ ప్రభుత్వం పేర్కొంది. "భూ సరిహద్దు ద్వారా భారతదేశం నుండి ఆహార పదార్థాలను తీసుకురావడానికి అనుమతించాలని ఒకటి కంటే ఎక్కువ అంతర్జాతీయ ఏజెన్సీలు ప్రభుత్వాన్ని సంప్రదించాయి. ప్రభుత్వం దాని సంకీర్ణ భాగస్వాములు, ముఖ్య వాటాదారులను సంప్రదించిన తర్వాత (సరఫరా కొరతస్థితి ఆధారంగా దిగుమతులను అను మతించాలా, వద్దా అనే నిర్ణయం తీసుకుం టుంది అని ఫెడరల్ మంత్రి ట్వీట్ చేశారు.

## 70ఏళ్ల క్వీన్ ఎలిజబెత్ నేతృత్వంలో...

# బహుళ సాంస్కృతిక దేశంగా బ్రిటన్

### ఇంగ్లండ్ నూతన చక్రవర్తి కింగ్ చార్లెస్

**లండన్:** ఏడు దశాబ్దాలలో ప్రపంచం ఎలా మారిపోయింది. క్వీన్ ఎలిజబెత్-II బ్రిటీష్ సింహాస నంలో ఉన్న కాలంపై ఆమె కుమారుడు, కింగ్ చార్లెస్-III చేసిన మొదటి జాతీయ ప్రసంగంలో ఈ రోజు కీలక అంశమిది. "క్వీన్ సింహాసనంపైకి వచ్చిన సమయంలో యావత్ ప్రపంచంతో పాటు బ్రిటన్ రెండవ ప్రపంచ యుద్ధం యొక్క ప్రైవేషన్స్, పరిణామాలను ఎదుర్కొంటున్నాయి, కొన్నిచోట్ల ఆనాటి యుద్ధం తాలూకు ఆనవాళ్లు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి " అని తెలిపారు. ఎలిజబెత్ -2...96 ఏళ్ల వయసులో గురువారం మరణించిన విషయం తెలిసిందే. క్వీన్ ఎలిజబెత్ పాలన ప్రారంభ దశాబ్దాలలో వలసవాదం గురించి ప్రస్తావించనప్పటికీ, కొత్త చక్రవర్తి బ్రిటన్ ఇప్పుడు బహుళసాంస్కృతికంగా ఎలా ఉంది. గత 70 సంవత్సరాల కాలంలో, మన సమాజం అనేక సంస్కృతులు, విశ్వాసాలలో ఒకటిగా మారడాన్ని



మనం చూశాము" అని ఆయన పేర్కొన్నారు.

"అయితే, అన్ని మార్పులు, సవాళ్ల ద్వారా మన దేశంతోపాటు వివిధ దేశాలు అభివృద్ధి చెందాయి." అని పేర్కొన్నారు. తన తల్లి మరణం తర్వాత కింగ్ చార్లెస్-III క్వీన్ కన్సార్ట్ కెమిల్లా బకింగ్‌హామ్ ప్లేస్‌కు చేరుకున్నారు. క్వీన్ ఎలిజబెత్ సింహాసనాన్ని అధిష్టించడానికి చాలా కాలం ముందు నుండి యుకెలో రాచరికం కేవలం ఉత్సవంగా ఉంది. కానీ ఆమె హయాంలోనే పెద్ద సంఖ్యలో కాలనీలు స్వతంత్ర, ప్రజాస్వామ్య దేశాలుగా మారాయి.

బ్రిటీష్ చక్రవర్తి కామన్వెల్త్‌కు నాయకత్వం వహిస్తాడు, ఇది మాజీ కాలనీల నుండి ఉద్భవించిన 56 దేశాలతో కూడిన సమూహం. వాటిలో 14 కామన్వెల్త్ దేశాలు యుకె లాంటివి, అంటే చక్రవర్తి ఉత్సవ దేశాధినేత. వీటిలో కెనడా, ఆస్ట్రేలియా వంటి ప్రముఖ శక్తులతో పాటు గ్రెనడా, జమైకా వంటి కొన్ని కరేబియన్ ద్వీప దేశాలు, తువాలు వంటి చిన్న దేశాలు ఉన్నాయి.

కింగ్ చార్లెస్ మాట్లాడుతూ మార్పులు ఉన్నప్పటికీ "మన విలువలు అలాగే ఉన్నాయి...స్థిరంగా ఉండాలి కూడా." అని అన్నారు. చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ అధిపతి పాత్ర కూడా స్థిరంగా ఉంటుందని, "నా స్వంత విశ్వాసం చాలా లోతుగా పాతుకుపోయిన చర్చి" అని ఆయన అన్నారు. "ఆ విశ్వాసం, అది స్ఫూర్తినిచ్చే విలువలతో నేను ఇతరుల పట్ల కర్తవ్య భావాన్ని కాపాడటానికి, మన పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ యొక్క విలువైన సంప్రదాయాలు, బాధ్యతలను పరిరక్షించడానికి కృషిచేస్తానని ప్రిన్స్ చార్లెస్ 3 పేర్కొన్నారు.

### చంద్రన్న కోసం

## ముస్లింసోదరుల ప్రార్థనలు!

**అమరావతి:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి కుటుంబం పదికాలాల పాటు చల్లగా ఉండాలని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆహ్వాన కమిటీ సభ్యుడు హసన్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు శుక్రవారం ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబునాయుడుకు శాలువా కప్పి సత్కరించారు. ముస్లిం మతపెద్దలు అధినేతకు ఆశీర్వచనాలు అందజేశారు.



# జగన్‌రెడ్డికి పసుపు రంగు కనపడకూడదట!

- వంతెన రంగు మార్చిన బడుద్దాయి అధికారి
- అసమర్థకు రంగుల పైత్యం తోడైతే ప్రజల ప్రాణాలకే ప్రమాదం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మండిపటు

**అమరావతి:** జగన్‌రెడ్డి మెప్పు కోసం ఓ ఉన్నతాధికారి పదరాని పాట్లు పడినట్లు, ఓ వంతెన రంగు కూడా మార్చినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బాధ్యత మరిచిన బడుద్దాయిలా, పదవిలో ఉన్న బులుగు పార్టీ కార్యకర్తలా ప్రవర్తించాడని శుక్రవారం ఆయన ట్వీట్ చేశారు. రోడ్ సేఫ్టీ కోసం అధికారికంగా కొన్ని ప్రమాణాలు పాటిస్తారని, అందులో ఒకటి పసుపు, నలుపు రంగులను రోడ్డు చివర డివైడర్లు, ఇతర నిర్మాణాలకు వాడతారని తెలిపారు.



ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి పసుపు కనపడకూడదని ఓ ప్రభుద్దుడైన అధికారి వంతెన రంగుమార్చినట్లు తెలిపారు. అంతేకాకుండా, చివరకు కలశం కూడా పసుపు రంగులో ఉండ కూడదని చెప్పినట్లు పేర్కొన్నారు. ఇలాంటి పెంపుడు జంతువులు పనులకోసం తమ వద్దకు వచ్చే సామాన్య ప్రజలకు కులం, మతం, పార్టీ చూడకుండా నిష్పక్ష పాతంగా సేవ చేయగలరా అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్ల గురించి రెండు నెలల క్రితం ఇదే వేదిక(ట్విటర్)గా ముఖ్యమంత్రిని ప్రశ్నించినట్లు తెలిపారు. అసలే రోడ్లు దౌర్భాగ్య స్థితిలో ఉంటే, ఇలాంటి అధికారులు తమ తుగ్లక్ నిర్ణయాలతో అడ్డగోలుగా రంగులు మార్చి వేస్తే, వాహనదారుల ప్రాణాలకు ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. చేతనైతే రాష్ట్రంలో గుంతలు పడిపోయిన రోడ్లను బాగు చేయాలన్నారు. మీ అసమర్థతకు కొత్తగా ఇలాంటి రంగుల పైత్యం తోడయితే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసే ప్రమాదం ఉందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. .

# జగన్ రెడ్డ్ స్టేట్ మెంట్ మారలేదు...

## రోడ్లపై దుస్థితీ మారలేదు! - ఇదేం చోద్యం జగన్ రెడ్డీ: నారా లోకేష్



**అమరావతి:** వచ్చే ఏడాది జనవరి 1 కల్లా రోడ్లపై ఒక్క గుంత కనపడకూడదంటూ మూడేళ్లుగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీఏటా ఇచ్చే స్టేట్మెంట్లో ఒక్క అక్షరమూ మారలేదు.. రోడ్ల దుస్థితీ మారలేదని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవాచేశారు. ఇలా బురదలో పొర్లు దండాలు పెడుతూ తమ గ్రామానికి రోడ్డువేయాలని విన్నవిస్తున్నది సీఎం జగన్‌రెడ్డి సొంత కడపజిల్లా, బిమతం మండలం,కొత్తబసవాపురం సోమిరెడ్డిపల్లి పంచాయతీ వార్డు సభ్యుడు. ఇది ప్రభుత్వంపై బురద చల్లే కుట్ర అని సీఐడీ సుమోటోగా కేసునమోదు చేసి బురదని ఫోరెన్సిక్‌కి పంపి, పొర్లుదండాలు మార్ఫింగ్ అని ప్రెస్ మీట్ పెట్టొద్దు ప్లీజ్. అన్నింటికీ బటన్ నొక్కుతున్న సీఎం గారూ దరిద్రపు రోడ్లు బాగుఅయ్యేలా ఒక సారి బటన్ నొక్కితే గ్రామస్తులకి ఈ బురదలో పొర్లు దండాలు పెట్టే బాధఉండదు. నిరసన తెలిపేవారిపై తప్పుడు కేసులు బనాయించి అక్రమఅరెస్టులుచేయాల్సిన టాస్క్ సీఐడీకి తప్పుతుందని లోకేష్ చురకలంటించారు.

### లోన్ యాప్‌ల ఆగడాలు

## ఆందోళన కలిగిస్తున్నాయి

**టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆందోళన**



అమరావతి: లోన్ యాప్‌ల వేధింపులు భరించలేక ప్రాణాలు తీసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. నిన్న రాజమండ్రిలో దంపతుల ఆత్మహత్య ఘటన మరు వకముందే ఈరోజు పల్నాడులో మరో యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ముఖ్యంగా మహిళల గౌరవాన్ని బజారుకీడుస్తూ వేధిస్తున్న ఇలాంటి లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అంతేకానీ చావు పరిష్కారం కాదు. ప్రభుత్వం, పోలీసులు కూడా ఇటువంటి యాప్‌ల గురించి ప్రజల్లో అవగాహన కలిగించే కార్యక్రమాలు చేప ట్టాలి. బాధితులకు అండగా నిలిచి మనోధైర్యాన్ని ఇవ్వాలని అధినేత కోరారు.

# చట్ట సభలను అగౌరవ పరుస్తున్న జగన్‌రెడ్డి

- ప్రతిపక్షాలు నిలదీస్తాయన్న భయం
- సుప్రీం కోర్టు తప్పుపట్టినా ప్రవేశపెట్టనున్న 3 రాజధానుల బిల్లు
- చట్టసభలు ఎక్కువ రోజులు నిర్వహిస్తేనే వాస్తవాలు తెలుస్తాయి
- శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు



**అమరావతి:** ప్రజాస్వామ్యంలో చట్టసభల ప్రాధాన్యతను జగన్‌రెడ్డి తగ్గించే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీలకు చట్టసభలు ప్రజాకోర్టు లాంటివని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనా తీరు, ప్రజా సమస్యలను చర్చించే వేదిక చట్టసభ అని తెలిపారు. ప్రభుత్వ చేతగాని పాలనను ప్రతిపక్షాలు నిలదీస్తాయని జగన్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. శాసనసభలు విధిగా నిర్వహించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు. చట్టసభలకు హాజరవ్వడం సభ్యుని ప్రధాన బాధ్యత అని తెలిపారు. చట్టసభల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తేనే ప్రజాస్వామ్యం మెరుగ్గా ఉంటుందని రాజ్యాంగ నిర్మాతలు కూడా భావించినట్లు పేర్కొన్నారు. కానీ, జగన్ ప్రభుత్వం మాత్రం రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదికి సగటున 25రోజులు మించి చట్టసభలు నిర్వహించలేదన్నారు. గత ఏడాది కేవలం 15 రోజులు మాత్రమే నిర్వహించినట్లు తెలిపారు.ఈశాన్య రాష్ట్రాల కంటే తక్కువ రోజులుసభలు నిర్వహించినట్లు వివరించారు.

### చట్టసభలు ఎక్కువ రోజులు నిర్వహిస్తేనే వాస్తవాలు తెలుస్తాయి

చట్టసభలు ఎక్కువ రోజులు నిర్వహిస్తేనే వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చట్టసభలు నిర్వహించకుండా తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఆరాటపడుతుందని ధ్వజమెత్తారు. వ్యవసాయం నుంచి సంక్షేమం వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలేదని, విద్యుత్, వ్యవసాయ రంగాలు దెబ్బతిన్నాయని, జలవనరుల ప్రాజెక్టులు నత్తనడకన నడుస్తున్నాయని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, విద్యా రంగం అట్టడుగు స్థాయికి చేరిందని తెలిపారు. అనేక సమస్యలతో ప్రజలు కొట్టు మిట్టాడుతున్నారన్నారు. వీటన్నింటిపై చట్టసభల్లో ప్రతిపక్ష పార్టీ ప్రశ్నిస్తుందన్న భయంతోనే తక్కువ రోజులు సమావేశాన్ని నిర్వహిస్తున్నారని విమర్శించారు.

### పోరాడే హక్కులేకుండా చేస్తున్న జగన్‌రెడ్డి

ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందన్నారు. ఆ హక్కునే లేకుండా జగన్‌రెడ్డి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఏసీ, చట్టసభల్లోనూ మాట్లాడనివ్వకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కానీ, జగన్‌రెడ్డి మాత్రం అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నాయకులను అవమానపరుస్తూ వికృత చేష్టకు పాల్పడుతున్నారన్నారు. చట్టసభలకు కనీస గౌరవం కూడా వైసీపీ ప్రభుత్వం ఇవ్వడం లేదని తెలిపారు. ప్రజలు, ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న అంశాలను శాసనసభలోకి బలవంతంగా తీసుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తప్పు పట్టినా పట్టించుకోకుండా దొడ్డి దారిన మూడు రాజధానుల బిల్లును ప్రవేశపెట్టనున్నారని మండిపడ్డారు. కేవలం బిల్లులు ఆమోదింపజేసుకోవడానికి మాత్రమే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారని, చట్టసభలో ప్రతిపక్షాలకు సమయం కేటాయించడంలేదని తెలిపారు.ప్రజాసమస్యలపై అర్ధవంతమైన చర్చజరగాలంటే శాసనసభల సమావేశాలు జరగాలని యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు.

# లోన్ యాప్ వేధింపుల నుంచి ప్రజల్ని రక్షించండి

### ఆచంట సునీత ఆధ్వర్యంలో డీజీపీకి వినతిపత్రం

**అమరావతి:** రాష్ట్రంలో లోన్ యాప్ నిర్వాహకుల ఆగడాలను నిరోధించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతూ తెలుగునాడు రాష్ట్ర అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత ఆధ్వర్యంలో మహిళా నేతలు శుక్రవారం డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. గత కొద్ది రోజులుగా లోన్ యాప్ వేధింపులతో రాష్ట్రంలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని తెలిపారు. గతంలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఉండేవని, గత ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు, ఉదారంగా రుణాల మంజూరు చేయడం వంటి నిర్ణయాలతో ఆయా వ్యవస్థలు కనిపించకుండా పోయినట్లు వివరించారు. కరోనాతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తగ్గడం, ఆదాయం పడిపోవం వంటి పరిస్థితుల్ని.. రుణయాప్ సంస్థలు అనుకూలంగా మార్చుకున్నట్లు పేర్కొన్నారు. ఉదారంగా రుణాలిస్తున్నట్లు ఇచ్చి,వడ్డీ, చక్రవడ్డీ పేరుతో ఇచ్చిన రుణానికి రెట్టింపు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి డాక్యుమెంటేషన్ లేకుండా కేవలం ఫోన్ కాంటాక్ట్స్ ద్వారా అనుమతులుపొంది రుణాలిస్తున్నారన్నారు. వాయిదా చెల్లించడం ఆలస్యమైందనో, చెల్లించలేదనో వేధింపులకు దిగుతున్నట్లు ఫిర్యాదు చేశారు. ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు, బంధువులకు, కాంటాక్ట్ లిస్ట్‌లోని వ్యక్తులకు పంపించి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని వివరించారు.



### వేధింపుల వల్ల పెరుగుతున్న ఆత్మహత్యలు

ఈ విధమైన వేధింపులతో రాష్ట్రంలో విద్యార్థులు, మహిళలు, చిరు వ్యాపారుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో లోన్ యాప్ నిర్వాహకులపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. లోన్ యాప్స్ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. యాప్స్ ను బ్యాన్ చేసేలా చర్యలు తీసుకుని మరింత మంది బాధితులుగా మారకుండా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కురగంటి ప్రవీణ, బొప్పన నీరజ, జ్యోతి బొల్లినేని తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లపై అక్కసు ఇంకెన్నాళ్లు?

- పేదల కడుపునింపితే కేసులా?
- పేదల కడుపుకొడుతున్న ప్రభుత్వం
- ప్రజలను వేధిస్తూ ఆకలి తీర్చుకుంటున్న ప్రభుత్వం
- అవినీతితో జేబులు నింపుకుంటున్న
- టీడీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ



**అమరావతి:** అన్నివర్గాల ప్రజలను వేధిస్తూ ఈ ప్రభుత్వం అవినీతి దాహం తీర్చుకుంటుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమెమాట్లాడారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తూ ఈ ప్రభుత్వం ఆకలి తీర్చుకుంటుందన్నారు. ఇసుక మాఫియాతో కృష్ణానదిలో ఇసుక మొత్తాన్ని తవ్వించి పక్కనున్న ప్రజలకు గుక్కెడు నీళ్లు దొరక్కుండా అవినీతి దాహం తీర్చుకుంటుందని ధ్వజమెత్తారు. గంజాయి మాఫియాతో పిల్లలు చెడిపోతున్నారని తల్లుల చేస్తున్న ఆర్తనాదాలు విని పరమానందపడి పోతోందని చెప్పారు. ఇప్పుడు తెలుగుదేశంపార్టీపై అక్కసుతో అన్నక్యాంటీన్లపై మారణకాండ సృష్టించి పేదల కడుపు కొడుతోందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, పేదలకు రూ.5కే భోజనం పెడితే తప్పేంటని ప్రశ్నించారు. అన్నం పెట్టే వారిని తిట్టడం,కొట్టడం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. పేదల కడుపు నింపేందుకు తెచ్చిన అన్నాన్ని కాళ్లతో తన్ని విధ్వంసం సృష్టించి, కేసులు పెట్టడం ఎక్కడైనా ఉందా అని అడిగారు.

## పేదవాడి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటిన్లు

చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రాజధాని లేదు, లోటు బడ్జెట్, విభజన సమస్యలు వేధిస్తున్నప్పటికీ పేదలకు ఆకలి బాధ తెలియకూడదనే ఉద్దేశ్యంతో 200కి పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పేదల కడుపు నింపే కార్యక్రమాన్ని కొనసాగించాల్సింది పోయి అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప, భీమవరం, తెనాలి, సామర్లకోట, నందిగామ, మంగళగిరి, కుప్పం... ఇలా ఎక్కడ పేదల ఆకలి తీర్చాలని టీడీపీ నేతలు ముందుకొచ్చినా వైసీపీ నేతలు,ప్రభుత్వం అడ్డగోలుగా వ్యవహరిస్తోందన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తూనే ఉంటామని, మరింత మెరుగైన భోజనం పేదలకు అందించేందుకు కొత్త కార్యాచరణ రూపొందించి కొనసాగిస్తామని చెప్పారు. అన్న క్యాంటీన్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదని 29.07.2019న మంత్రి బొత్స సత్యన్నారాయణ అసెంబ్లీసాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడేం జరుగుతోంది బొత్స సత్యన్నారాయణ గారూ అని అడిగారు.

## భోజనం తెచ్చిన వ్యాన్‌కు తాళం వేయం దుర్మార్గం

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో తెలుగుదేశం పార్టీ నేతలు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు భోజనం తెచ్చిన వ్యాన్‌కు తాళం వేసి వెళ్లిపోవడం దుర్మార్గ చర్యగా పేర్కొన్నారు. ఉదయం తాళం వేసి అర్థరాత్రి తాళం తెరిచారని చెప్పారు. పాడైపోయిన భోజనాన్ని వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలకు పంపించాలా అని అడిగారు. వైసీపీ నేతలు చేయరు,చేసే వారిపై కక్ష సాధింపులా అని మండిపడ్డారు. జగన్‌రెడ్డికి రూపాయి సంపద సృష్టించడం చేతకాదని, పేదలకు అన్నం పెట్టడం కూడా చేతకాదని చెప్పారు. వచ్చిందల్లా పేదల నోటిదగ్గరి కూడు నాశనం చేయడమేనన్నారు.

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళల్లో పేదలకు తక్కువ ఖర్చుకే అన్నం పెడుతున్నట్లు తెలిపారు. ఏపీలో ఎందుకు నాశనం చేస్తున్నారని అడిగారు. తెలుగుదేశం పేరు ఇష్టం లేకపోతే మీకు నచ్చిన పేరుతో ప్రారంభించమని సలహా ఇచ్చారు. అందుకు తాము కూడా స్వాగతిస్తామని చెప్పారు. అంతే గానీ, ఇలా క్యాంటీన్లను నాశనం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు.

అసెంబ్లీ వంటి చోట పెట్టిన అన్న క్యాంటీన్లలో పోలీసులే ఎక్కువగా భోజనం చేసినట్లు తెలిపారు. అలాంటి వ్యవస్థను పోలీసులతోనే కూల్చే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ రెడ్డి, వైసీపీ నేతలు ఎన్ని అరాచకాలకు పాల్పడినా రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని, పేదల ఆకలి తీర్చేందుకు చిత్తశుద్ధితో ముందుకు వెళ్తామని పంచుమర్తి అనురాధ చెప్పారు.

## భాషకు ఎంత ద్రోహం చేసినా నోరెత్తని వీరగంధం లక్ష్మీపార్వతి

తెలుగు భాషకు జగన్‌రెడ్డి ఎంతటి ద్రోహం చేసినా తెలుగు అకాడమీ చైర్‌పర్సన్‌గా ఉంటూ, వీరగంధం లక్ష్మీపార్వతి నోరెత్తరన్నారు. రాష్ట్రంలో మహిళల హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ఆమె ఏ రోజూ స్పందించరని మండిపడ్డారు. అమరావతిలో వందలాది మంది మహిళలను పోలీసు బూటుకాళ్లతో తన్నించినా ఎక్కడా నోరు మెదపలేదని విమర్శించారు. కానీ, చంద్రబాబు ఆస్తుల వివరాలు కావాలంటూ ఏకంగా సుప్రీంకోర్టుకు వెళ్లారని ఎద్దేవా చేశారు. పక్క వారి ఆస్తుల వివరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఏమిటని సుప్రీంకోర్టు ప్రశ్నించినట్లు చెప్పారు. చంద్రబాబు గారిపై ఏదో విమర్శలు చేయాలని ప్రయత్నించి భంగపడ్డారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 23 కేసులు పెట్టి కూడా చంద్రబాబును ఏమీ చేయలేకపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ వీరగంధం లక్ష్మీపార్వతి వెళ్లి హార్మోనియం వాయించుకోవడం ఉత్తమమని సలహా ఇచ్చారు.

జగన్‌రెడ్డి, వారి కుటుంబం చేసే తప్పుల్ని, అవినీతిని కప్పిపుచ్చకపోతే మంత్రి పదవులు తొలగిస్తారా అని అడిగారు. మంత్రుల్ని మారుస్తాం అన్న మాట వినగానే కొడాలి నాని, పేర్ని నాని లాంటి కొంత మంది బూతులతో రోడ్డెక్కిపోయారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీపై, చంద్రబాబు కుటుంబంపై నిందలు వేయాలనుకుంటే ఆకాశంపై ఉమ్మేసినట్లేనని అన్నారు. వైసీపీ, జగన్‌రెడ్డి గ్రాఫ్ పడిపోయిందని తెలియడంతో ప్రశాంత్ కిశోర్ జాకీలు పట్టుకుని నానా హైరానా పడిపోతున్నాడని చెప్పారు.

పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు, పన్నులతో బాదుతున్నారు, పప్పూ ఉప్పుల ధరలు చూస్తే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు, వారి బాధలు చూసి తెలుగుదేశం పార్టీ నేతలు ముందుకొచ్చి అన్నం పెడితే వైసీపీ నేతలు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.

# అమరావతి రైతుల పాదయాత్రకు హైకోర్టు అనుమతి

**అమరావతి:** అమరావతి నుంచి అరసవెల్లికి రాజధాని ప్రాంత రైతులు చేపట్టబోతున్న మహాపాద యాత్రకు హైకోర్టు అనుమతిచ్చింది. నిన్న రాత్రి అనుమతి నిరాకరిస్తూ డీజీపీ నోటీసులు జారీచేశారు. పిటిషన్‌ను మొదటి కేసుగా హైకోర్టు విచారించింది. పరిమిత ఆంక్షలతో పాదయాత్ర కొనసాగించవచ్చని తెలిపింది. పోలీసులకు ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని హైకోర్టు సూచించింది. దరఖాస్తు పరిశీలించి అనుమతులు ఇవ్వాలని పోలీసులకు ఆదేశించింది. 600 మంది పాదయాత్ర ˘లో పాల్గొనేందుకు పేర్లు ఇచ్చి ఐడీ కార్డు లు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది.

పరిమిత ఆంక్షలతో పాదయాత్ర కొనసాగుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. పాదయాత్ర ముగింపు రోజు బహిరంగ సభ అనుమతి కోసం ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించింది. రైతుల తరపున సీనియర్ న్యాయ వాది ఉన్నం మురళీధర్, వి.వి.లక్ష్మీనారాయణ వాదనలు విన్పించారు. పాదయాత్రకు అనుమతిపై విచారణ సందర్భంగా హైకోర్టు సీరియస్ కామెంట్లు చేసింది. రాజకీయ నాయకులు వేల మందితో పాదయాత్ర చేయవచ్చు గానీ.. 600మంది రైతులు పాద యాత్ర చేయకూడదా? అని ప్రశ్నించింది. 600మంది రైతులు పాదయాత్రకు మీరెందుకు బందోబస్తు కల్పించలేరు? జోడో యాత్ర రాష్ట్రాల మీదుగా జరుగుతుంటే అనుమతి ఇచ్చారు. ఢిల్లీలో సమస్యలపై వేలాది మంది ర్యాలీలు చేస్తుంటే అనుమతులు ఇచ్చారు, అక్కడ లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయలేరా అని హై కోర్టు ప్రశ్నించింది. 35వేల మంది రైతుల్లో 600 మంది రైతులు పాదయాత్రలు చేస్తుంటే.. మీరు బందో బస్తు కల్పించలేరా అని ప్రభుత్వ న్యాయవాదులను న్యాయ స్థానం ప్రశ్నించింది.

## చెన్నుపాటి గాంధీని పరామర్శించిన సీనియర్ నేతలు

హైదరాబాద్ : వైసీపీ గూండాల చేతిలో కంటికి తీవ్రగాయమై హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సీనియర్ నాయకుడు చెన్నుపాటి గాంధీ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, గురజాల నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు, గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. తామంతా అండగా ఉంటామని భరోసా ఇస్తూ త్వరగా కోలుకొని తిరిగి ప్రజలమధ్యకు రావాలని ఆకాంక్షించారు. యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీపై హత్యాయత్నం చేసిన వైసిపి మూకలను వదిలేది లేదని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం ఆరిపోయే దీపం... ఇష్టారాజ్యంగా వ్యవహరించే వైసీపీ నేతలు మేం అధికారంలోకి వస్తే పరిస్థితి ఏంటో గుర్తుపెట్టుకోవాలని అన్నారు. అందరి లెక్కలు తేలుస్తాం...చెన్నుపాటి గాంధీపై హత్యాయత్నం కేసులో పోలీసు శాఖ అసమర్థంగా వ్యవహరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.



## జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో చర్చ జరగాలి

- శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించిన చినరాజప్ప



పెద్దాపురం: జగన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరగాలని, నాటి చంద్రన్న పాలన, జగన్‌రెడ్డి అరాచక పాలన పట్ల ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించి చైతన్యం కల్పించాలని ఎమ్మెల్యే చినరాజప్ప శ్రేణులకు సూచించారు. శుక్రవారం పెద్దాపురం రూరల్ మండలం తూర్పు పాకాల, ఉలిమేశ్వరం మరియు కట్టమూరు గ్రామాల్లోని పార్టీ శ్రేణులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టారు. బూత్ స్థాయి కన్వీనర్లు, బూత్ కో-కన్వీనర్స్‌తో కలసి ఓట్ల జాబిత్ వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

- పసుపు కండువాలు కప్పి ఆహ్వానించిన యువనేత

మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి టౌన్ పరిధిలో ఇస్లాంపేట, ప్రకాశ్ నగర్ ప్రాంతాలకి చెందిన వైసీపీ నేతలు రఫీ, సువర్ణ రాజు, బాలచంద్రుడు ఆధ్వర్యంలో వందమంది యువత శుక్రవారం టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువతకి పసుపుకండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ విధ్వంస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ముందుకు వచ్చిన యువతని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి టౌన్ టిడిపి ప్రెసిడెంట్ వల్లభనేని వెంకటరావు, వైస్ ప్రెసిడెంట్ సాంబశివుడు, సెక్రటరీ దారదాస్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జుంజు మరియదాసు, గుంటూరు పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి రామకృష్ణ బెజ్జం, తాడేపల్లి 7వ వార్డు టిడిపి అధ్యక్షుడు కుందుర్తి కోటేశ్వర రావు, 11వ వార్డు ఇమ్రాన్, 9వ వార్డు చిన్నారావుతోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యం

- తిరుపతిలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన పనబాక లక్ష్మి



తిరుపతి: పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌రెడ్డికి నచ్చడం లేదని, కాబట్టే అన్నా క్యాంటీన్లను కూల్చివేస్తున్నారని, కానీ తాము మాత్రం పేదల కడుపు నింపేందుకు కృషి చేస్తామని మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ వ్యాఖ్యానించారు. అన్నా క్యాంటీన్‌లపై దాడులను నిరసిస్తూ తిరుపతిలోని లీలామల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో పేదలకు భోజనం వడ్డించారు. పేదల కడుపు నింపడమే టీడీపీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి. నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలా? లేక నరక కూపాలా?

తెలుగుదేశం పార్టీ సూటి ప్రశ్న



చిత్తూరు: జిల్లా కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విజయలక్ష్మి అనుమానస్పద మృతి పైన తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతిపై మేజిస్ట్రియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల లేక నరక కూపాలా? అని ఆవేదన వ్యక్తం చేశారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని అనారోగ్యం కారణంగా జ్వరంతో బాధపడుతుంటే కనీసం వైద్య సేవలు అందించకుండా ప్రిన్సిపాల్ వార్డెన్ మరియు కోఆర్డినేటర్ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వలన విద్యార్థిని మృతి చెందిందని జిల్లా జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.

# పార్టీని గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- పాలకొండలో నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం



పాలకొండ: రాబోయే రోజుల్లో పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పాలకొండ నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణం - బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించారు. జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని, పార్టీ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించాలన్నారు. స్థానిక నేతల అవినీతి, కుంభకోణాలపై ప్రజల్లో చర్చ జరిగేలా ప్రతి ఒక్కరూ చర్య తీసుకోవాలన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెడుతున్నారని వాటి గురించి శ్రేణులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ... వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జయక్రిష్ణ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పల్లాకొండబాబు, పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ వలురోతు ప్రకాష్ రావునాయుడు, అరకు పార్లమెంట్ కార్యదర్శి పొన్నాడ నాగేశ్వరరావు, మండల-టౌన్ అధ్యక్షులు, గంటా సంతోష్, గండి రామినాయుడు, బోగాపురపు రవినాయుడు, ఉదయాన ఉదయ్‌భాస్కర్, సవరతోట ముఖలింగం, బిడ్డిక చంద్రరావు, కిమిడి కాశింనాయుడు, సీమలకృష్ణారావు, మాజీ ఏరియా హాస్పిటల్ చైర్మన్-వెన్నపు శ్రీనివాసరావు, సుంకరి అనిల్, మేడిబోయిన జగదీశ్వరరావు, భూపతి ఆనందరావు, అంపిలి కేశవరావు, అగతముడి గోవిందరావు, సర్పంచ్-లోపింటి రాజేష్, నిమ్మక.నాగేశ్వరరావు, బిడ్డిక మన్మధరావు, సుదర్శన్, చేబోతుల లక్షినారాయణ, అడపా బాబ్జి, వెలగాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థకు పట్టిన గ్రహణం జగన్‌రెడ్డి

- విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని నెల్లూరులో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన



నెల్లూరు: రాష్ట్ర విద్యా వ్యవస్థకు పట్టిన గ్రహణం జగన్మోహన్ రెడ్డి అని నెల్లూరు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్ అబ్ముల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని వీఆర్సీ సెంటర్ వద్ద టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా ఆగ్రహ దీక్ష టెంట్‌ను పోలీసులు బలవంతంగా తొలగించారు. దీంతో టీఎన్ఎస్ఎఫ్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వావాదం చోటుచేసుకుంది. శాంతియుతంగా నిరాహార దీక్ష చేపడుతున్న విద్యార్థులను అడ్డుకోవడం దారుణమని, ఎటువంటి ముందస్తు సూచనలు లేకుండా టెంట్ తొలగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందంటూ టీఎన్ఎస్ఎఫ్ నేతలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అబ్ముల్లా మాట్లాడుతూ.... సంగం బ్యారేజ్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వస్తే నెల్లూరు- సంగం రోడ్డును బ్లాక్ చేశారని, మాజీ మంత్రి అనిల్ ఎటువంటి అనుమతులు లేకుండా గాంధీ సర్కిల్‌లో పార్టీ మీటింగ్ నిర్వహించినా పట్టించుకోని పోలీసులు శాంతియుతంగా దీక్ష చేపడుతున్న విద్యార్థి నేతల్ని అడ్డుకోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వాలు ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింపజేస్తే, జగన్‌రెడ్డి దాన్ని పూర్తిగా రద్దు చేయడం దారుణమన్నారు. అమ్మఒడి అందికి ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చా అనేక కోర్రిలు వేసి లబ్ధిదారుల సంఖ్య సగానికిపైగా తగ్గించేశారని అన్నారు. పాఠశాలల విలీన ప్రక్రియను ప్రభుత్వం ఉపసంహరించుకుని జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు చెల్లించిన మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను జగన్ ప్రభుత్వం పూర్తి తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేవడతామని అబ్ముల్లా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ వసీం, రమేష్, మార్కండేయ, నరసింహులు, రామ్, హరీష్, నౌషాద్, వెంకటాద్రి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి తడిగుడ్డతో గొంతుకోసే రకం జగన్

- కడప జిల్లా అధికార ప్రతినిధి మూరీ బాలదాసు మండిపాటు



కడప: పేదవాడి గుండె చప్పుడు తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్రాభివృద్ధిలో టీడీపీ పాత్ర ఎంతో కీలకమని కడప జిల్లా అధికార ప్రతినిధి మూరీ బాలదాసు వ్యాఖ్యానించారు. నమ్మించి తడిగుడ్డతో గొంతుకోసే రకం జగన్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నిత్యం రాష్ట్రాభివృద్ధి కృషి చేస్తే, జగన్ తన స్వలాభం కోసం రాష్ట్రాన్ని తాకట్టుపెడుతున్నాడుని మండివడ్డారు. తాను అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ప్రజలపై అనేక భారాలు మోపి ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. పరిపాలన చేతగాక ప్రతిపక్ష పార్టీలపై దాడులకు పాల్పడుతూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారని మండిపడ్డారు. జగన్ పరిపాలనపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని బాలదాసు మండిపడ్డారు. టీడీపీ హయాంలో పేదలకు అందించిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతి గ్రామంలో చర్చ జరగాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షుడు15వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కొండ సుబ్బయ్య, నగర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాదెళ్ల దస్తగిరి పాల్గొన్నారు.

# భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించాలి : కుతుబుద్దీన్



కడప: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించాలని కడప పార్లమెంట్ టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ కోరారు. శుక్రవారం కడపలోని పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓటు నమోదు చేసుకోని వారు స్థానిక టీఎన్టీయూసీ నాయకులను కలిసి ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు మూల పుల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దేశంరెడ్డి, టీడీపీ నేత మోతు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు అడ్డాగా రావులపాలెం

- ఆందోళన వ్యక్తం చేసిన బండారు సత్యానందరావు



కొత్తపేట: వాణిజ్య కేంద్రం ఉన్న రావులపాలెంను వైసీపీ నేతలు నేరాలకు నిలయంగా మార్చేస్తున్నారని, గంజాయి మత్తు పదార్థాలు, విచ్చలవిడిగా రవాణాకు అడ్డగా మార్చేశారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల తీరు వల్లే రాష్ట్రంలో అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయన్నారు. శుక్రవారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చిన్నారి బాలికపై అత్యాచారం ఘటన మొదలు యువకుడిపై కాల్పుల వరకు పరిస్థితులు దారితీసాయంటే ప్రభుత్వ పనితీరు ఎంత దారుణంగా వుందో తెలియజేస్తుందన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలకు అడుగులకు అధికారులు మడుగులొత్తే పనిగా పోలీసుల తీరు మారిపోయిందన్నారు. అరాచక పాలన, నేరస్తులను వెనకేసుకు రావడం వలనే, రావులపాలెం వంటి ప్రశాంతతకు నిలయమైన ప్రాంతంలో కాల్పులు వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వడాల బులికొండారెడ్డి, గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్ రాజు, వెలగల శ్రీనివాసరెడ్డి, సిద్దిరెడ్డి శ్రీను, కోట వెంకటేశ్వరరావు, పసుపులేటి రాధాకృష్ణ, ఇళ్ళ సతీష్, షేక్ రహ్మతుళ్ళ, షరీఫ్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టపరచాలి : బచ్చుల



గన్నవరం: బూత్‌స్థాయిలో పార్టీని పటిష్ట పరచాలని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు శ్రేణులకు సూచించారు. శుక్రవారం గన్నవరం నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో బూత్ స్థాయిలో ఓటర్ లిస్టు వెరిఫికేషన్ పూర్తి చేయుట, గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు, తదితర అంశాలపై చర్చించారు.

# కడపలో తారాస్థాయికి చేరిన వైసీపీ నేతల భూదందా

- హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించిన కడప జిల్లా టీడీపీ నేతలు




కడప: రాష్ట్రంలో వైసీపీ నేతల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుందని, జిల్లాలో వైసీపీ నేతల భూ దందా తారా స్థాయికి చేరిందని టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల ఎకరాల భూములను వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు ఆక్రమించుకున్నారని, నంద్యాలంపేటలోని సర్వే నంబర్ 506/బి, 507లోని వందల ఎకరాల ఫారెస్ట్ భూమిని కబ్జా చేయడం పాట, న్యాయస్థానాలన్ని కూడా తప్పుదారి పట్టిస్తున్నారని, ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులు సైతం పాలుపంచుకోవడం దారుణమన్నారు. తలాపాపం తిలా పిడికెడు అన్నట్లుగా రాష్ట్రంలోని ఆటవీ భూముల్ని సైతం దోచేస్తున్నారని అన్నారు. జిల్లాలో దళితులకు చెందాల్సిన భూముల్ని అప్పనంగా దోచేస్తూ గ్రీన్ ట్రిబ్యూనల్‌కు సైతం తప్పుడు నివేదికలు ఇచ్చి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతల భూ అక్రమణలపై తాము త్వరలోనే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధ్యక్షుడు లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నం పెడుతుంటే జగన్ సహించలేకపోతున్నాడు

- బీ.కే పార్థసారథి ఆధ్వర్యంలో గోరంట్లలో ఒక్కరోజు అన్నా క్యాంటీన్ ఏర్పాటు



శ్రీ సత్యసాయి జిల్లా: అమ్మ పెట్టదు... అడుక్క తిననీయదు అన్నట్లుగా సీఎం జగన్ తీరు ఉందని పెనుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీ.కే పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అన్నం పెడుతుంటే అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. ఇటీవల అన్నా క్యాంటీన్లపై జరిగిన దాడిని ఖండిస్తూ బీ.కే పార్థసారథి ఆధ్వర్యంలో గోరంట్ల మండల కేంద్రం, బస్ స్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఒక్క రోజు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, సీనియర్ నాయకులు రామకృష్ణప్ప, దేవా నరసింహప్ప, చిన్నప్పయ్య, అశ్వార్థ రెడ్డి, నీలకంఠ రెడ్డి, వేణు, జయరాం, చంద్ర, సుబ్బారాయుడు, అమ్మిబాయి, అజమతుల్లా, రంగనాయకులు, మనోహర్, మూర్తి, గంగిరెడ్డి, వెంకటరెడ్డి, ఉమర్, వెంకటేష్, కిషోర్, నరేష్, భరత్, విక్రమ్, కార్తీక్, మణి శేఖర్, మల్లికార్జునరావు, గిరి, కార్తీక్, సోమశేఖర్, బాలకృష్ణ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి : తిక్కారెడ్డి



మంత్రాలయం: వరదలతో పంట పొలాలన్ని నీట మునిగి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, భారీ వర్షలకు దెబ్బతిన్న రైతుల్ని ఆదుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి డిమాండ్ చేశారు. కౌతాళం మండలంలోని వల్లూరు, నదిచాగి, మేళగనూరు, కుంబళనూరు, గుడికంబాలి, మరలి తదితర నదీతీర గ్రామాలలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి పంటలు నీట మునిగి పెద్ద మొత్తంలో నష్టం జరిగిందన్నారు. దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాటలకే పరిమితమైయ్యాడని, రైతుల కష్టాలు పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటకు నష్టపరిహారం చెల్లించాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యరాజు, చిన్నోడు,పెద్దోడు,కురుగోడు, రమేష్ గౌడ్, వెంకటరెడ్డి, నీలకంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి : వెంకట శివుడు యాదవ్



గుంతకల్లు: అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడి మండలం వంకరాజు కాలువ గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ శుక్రవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. పెన్నానదిలో గత పది రోజులుగా భారీ నీటి ప్రవాహంతో పెన్నా పరిసర గ్రామాలలోని పలు పంట పొలాలు నీట మునిగాయి. వ్యయ ప్రయాసలకు ఓర్చి రైతులు సాగు చేసిన ఆ పంటలు నీట మునిగి పూర్తిగా దెబ్బ తిన్నాయి. పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడాలి నాని.. ఆ క్లీనర్ భాష మార్చుకో

● చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన తంగిరాల సౌమ్య



నందిగామ టౌన్ : కొడాలి నాని.. ఆ క్లీనర్ భాష మార్చుకోవాలని, లేదంటే తగిన బుద్ధి చెబుతామని నందిగామ నియోజకవర్గ టీడీపీ నేత తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్‌లపై కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఒక ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఇంకా బజారు మనిషిలా కొడాలి నాని వ్యవహరించడం సిగ్గుచేటున్నారు. కొడాలి నాని... ఇప్పటికైనా ఆ క్లీనర్ భాష మార్చుకోవాలన్నారు. ఒక ప్రజాప్రతినిధికి ఉండాల్సిన ఏ లక్షణం కొడాలి నాని దగ్గర లేవని, రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబు గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడం దారుణమన్నారు. నాని తనస్థాయి మరిచి భువనేశ్వరి, లోకేష్‌లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కొడాలి నాని ఉపయోగిస్తున్న భాషను తాము కూడా మాట్లాడగలమని, ఇదే వ్యాఖ్యలు మీ ఇంట్లో ఆడవాళ్లపై చేస్తే నువ్వు ఎలా స్పందిస్తావు? అని ప్రశ్నించారు. కానీ మాకు సంస్కారం అడ్డు వస్తుందని, మేము మీ లాగా సంస్కారహీనులం కాదన్నారు. నాని ఇక నైనా ఇలాంటి నీచ భాష మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు ఓట్లతో సమాధి కట్టడం ఖాయమని తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతున్నా పోలీసులు పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమని, చెన్నుపాటి గాంధీపై దాడిని ఆమె ఖండించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పెనమలూరు: జగన్‌రెడ్డి దోపిడీ పాలనకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమం శుక్రవారం ఉదయం తాడిగడప మున్సిపాలిటీ పరిధి, 3వ వార్డు నందు బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పన్నుల వాతలు, ధరల మోతలు, ఛార్జీలు/పన్నుల షాకులపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బోడె ప్రసాద్‌తో పాటు 3వ వార్డు అధ్యక్షులు చనుమోలు శ్రీనివాస్, పెనమలూరు నియోజకవర్గ ఐటీడిపి కోఆర్డినేటర్ రావిరాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నం పెడుతుంటే జగన్‌కు కడుపు మంట దేనికి? బచ్చుల అర్జునుడు



గన్నవరం: అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు కడుపు నిండా అన్నం పెడుతుంటే ఓర్చుకోలేని జగన్‌కు కడుపు మండుతున్నట్లు ఉందని బచ్చుల అర్జునుడు వ్యాఖ్యానించారు. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్ల ధ్వంసం అడ్డంకులు అవరోధాలను నిరసిస్తూ అన్న ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అన్నా క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు కడుపు నింపే కార్యక్రమాన్ని చేపడుతుంటే ముఖ్యమంత్రి జగన్ జీర్ణించుకోలేక వాటిని ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టాడు. ప్రజలు వైసీపీని మర్చిపోతారని భయంతోనే అన్నా క్యాంటీన్‌లపై వైసిపి విధ్వంసం సృష్టిస్తుందన్నారు. ఎన్ని అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేసిన పేదలకు అన్నదానం చేసి తీరుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లు తొలగించడం దుర్మార్గం

● మడకశిరలో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన కె. ఈరన్న



మడకశిర: పేదలకు అన్న పెట్టే అన్నా క్యాంటీన్లు తొలగించడం దుర్మార్గమని మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కె. ఈరన్న వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను తొలగిస్తున్నారని అన్నారు. అన్నా క్యాంటీన్ల ధ్వంసాన్ని నిరసిస్తూ మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నందు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ వద్ద పేలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాండురంగప్ప, మాజీ ఎంపీపీలు, ఆదినారాయణ, అశ్వతమప్ప, కన్వీనర్ రామాంజనేయులు, సుధాకర్, భోజప్ప, క్రిష్టప్ప, పల్లి మంజు, ఈశ్వరప్ప, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణ, మూర్తి నాయక్, కరియన్న, శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి వినయ్, ఈశ్వర్ సాగర్, సుధాకర్, శంకర్, బాలు, అజయ్, గోపాల్, నరసేగౌడ్, మల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ల జోలికి వస్తే వైసీపీకి పుట్టగతులు ఉండవ్

● పల్లె రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



పుట్టపర్తి: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు కడుపునిండా అన్నం పెడుతుంటే దాన్ని ఓర్చుకోలేని ఈ ముఖ్యమంత్రి జగన్‌కు కడుపు మంటగా ఉందని పల్లె రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం లో శుక్రవారం అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ నిరుపేదలకు అన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కడుపు మంటతో ఈ ప్రభుత్వం పేదలకు కడుపు నింపే అన్నదాన కార్యక్రమాన్ని అడ్డుకోవడం రాక్షస పాలనకు పరాకాష్ట అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, భూ దందాలు, అక్రమాలు బాగా పెరిగిపోయి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే కార్యక్రమానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టిందన్నారు. ఇలాంటి దాడులు సంస్కృతికి ఫుల్ స్టాప్ పెట్టకపోతే వైసీపీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం టీడీపీ నాయకులు మండల కన్వీనర్, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 60వ రోజుకు చేరిన అన్నాక్యాంటీన్

● పేదలకు భోజనం వడ్డించిన టీడీపీ శ్రేణులు



జగ్గయ్యపేట: ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ 60వ రోజు చేరుకుంది. ఈ మేరకు పేదలకు అన్నా క్యాంటీన్ వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, మైనేని రాధాకృష్ణ, కళ్యాణం కృష్ణరావు, అట్లూరి వెంకటేశ్వర్లు, కె. నాగేశ్వరావు, పొలవరపు కృష్ణ, కుంచపర్తి నాగేశ్వరరావు, మారేపల్లి శౌరి, చిట్టి, షరీఫ్, చెరుకూరి నాగరాజు, షేక్. ఇంతియాజ్, పితాని హరినాథ్, గంజి కొండ, సర్వేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కంకిపాడులో పేదల క్షుద్బాధను తీర్చిన అన్నా క్యాంటీన్



కంకిపాడు: పేదల క్షుద్బాధ తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్‌ను వైసీపీ మూకలు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ కంకిపాడులో పట్టణ రైతు బజార్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, పెనమలూరు నియోజకవర్గ టీడీపీ నేత బోడె ప్రసాద్ పాల్గొని భోజనం వడ్డించారు. పేదలకు అన్నం పెడుతుంటే అడ్డుకోవడం దారుణమని, వచ్చే ఎన్నికల్లో పేదలే వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మండల పార్టీ అధ్యక్షులు సూదిమళ్ళ రవీంద్ర ప్రసాద్, కంకిపాడు మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు దేవినేని రాజా, తాడిగడప మున్సిపల్ అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు, చలవాది రాజా గురవయ్య, ప్రధాన కార్యదర్శి వణుకూరు విక్రం, స్థానిక పార్టీ నేతలు యలమంచిలి కిషోర్ బాబు, షేక్ సలీం, బండి కృష్ణ, దొప్పలపూడి నాగేశ్వరరావు, అన్నవరపు శివపార్వతి, మల్లంపల్లి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు కొడుతున్న జగన్‌రెడ్డి : గిడ్డి ఈశ్వరి



పాడేరు: టీడీపీ పేదల కడుపు నింపుతుంటే, జగన్‌రెడ్డి పేదల నోటి దగ్గర కూడు లాగేస్తున్నాడని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి గిడ్డి ఈశ్వరీ భోజనం వడ్డించారు. పేదల కడుపు నింపుతుంటే జగన్‌రెడ్డి నచ్చడం లేదని, కాబట్టే ఆ పార్టీ నేతలతో క్యాంటీన్లను కూల్చివేస్తున్నారని అన్నారు. పేదల కడుపు కొడుతున్న జగన్‌రెడ్డికి త్వరలోనే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సవ విగ్రహాల్లా గ్రామ సర్పంచులు : వై.వి.బి

## • కర్నూలులో సర్పంచుల అవగాహన సదస్సు




కర్నూలు: రాష్ట్రంలోని చాలా గ్రామాలు నేడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, స్థానిక సంస్థల్లో సర్పంచ్‌లను చూసి ఓటేసిన గ్రామ ప్రజలకు సర్పంచులు ఏం చేయలేక పోతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిర్వహించిన సర్పంచుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వీ.బీ మాట్లాడుతూ... మహాత్మా గాంధీ కలలుగన్న "గ్రామ స్వరాజ్యం" సాధన కోసం తాము కోరుతున్న డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే మా న్యాయబద్ధమైన 12 డిమాండ్ల సాధన కోసం, 12918 మంది సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.7,660 కోట్ల ఆర్థిక సంఘం నిధులను దారి మళ్ళించడం జరిగిందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు చేయవలసిన పనులను ఎమ్మెల్యేల చేత, వాలంటీర్ల చేత చేయించాలని ముఖ్యమంత్రి ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలకు వ్యతిరేకంగా నడుచుకుంటున్న జగన్ ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు మరియు సర్పంచ్లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల పట్ల చిన్నచూపు చూస్తూ... గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల టీడీపీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం నాయకులు బిర్రు ప్రతాప్‌రెడ్డి, కె. శ్రీనివాస్‌యాదవ్, మీనాక్షి నాయుడు, యేజర్ల వినోద్ రాజు, సింగంశెట్టి సుబ్బరామయ్య, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొత్తపు ముని రెడ్డి, చుక్క ధనుంజయ్ యాదవ్, అనేపు రామకృష్ణ నాయుడు, బోర్ర నాగరాజు, వానపల్లి ముత్యాలరావు, వీరేష్, లాయర్ ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షమైనా, అధికారపక్షమైనా పేదలకు సేవచేయడమే టీడీపీ లక్ష్యం

## • పీ.వీ.జీ కుమార్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు



మాడుగుల: పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా అన్నం పెడుతుంటే వైసీపీ నేతలు అడ్డుకోవడం దుర్మార్గమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పీ.వీ.జీ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు మాడుగుల నియోజకవర్గం, ఎస్. కోటపాడు మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. పీ.వీ.జీ కుమార్ స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు. ప్రభుత్వంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, పేదలకు సేవ చేయడమే టీడీపీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ దోకాల నరసింహ మూర్తి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కన్నూరు నాగభూషణం ఆధ్వర్యంలో జరిగింది. కశిరెడ్డి అప్పలనాయుడు, జూరెడ్డి రాము, సబ్బవరపు రామునాయుడు, లెక్కల అవతారమూర్తి, చీపురుపల్లి రామారావు, కన్నూరు సూర్యనారాయణ, బత్తి వెంకటరమణ, గొల్లవిల్లి శ్రీరామ మూర్తి, పైల గోపి, బోలెం అక్కన్న పాత్రుడు, వెచలపు సింహాద్రప్పుడు, కశిరెడ్డి దేముడుబాబు, రొంగలి నారాయణ మూర్తి, కర్రి నాయుడు, కొట్టాన గారు రాము, సీమసిరి పైడిరాజు, రెడ్డి రామస్వామి, బొడ్డేటి సన్ని బాబు, భూపతి అప్పలరాజు, గెద్దం బ్రహ్మాజీ, రెడ్డి అప్పారావు, నారాయణ మూర్తి, లెక్కల శ్రీధర్, డెక్క అప్పలనాయుడు, రావడ వెంకట రమణ, లెక్కల అచ్చిబాబు, రాళ్ళపల్లి శ్రీరామమూర్తి, రాళ్ళపల్లి దేముడు బాబు, వాకడ చిన్న, లెక్కల దేముడుబాబు, జూరెడ్డి సన్యాసి నాయుడు,. దొగ్గ నర్శిమూర్తి, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాగ్రహ దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ



విజయవాడ: టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యాగ్రహ దీక్ష గోడపత్రికను శుక్రవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం చేతుల మీదుగా టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు ఆవిష్కరించారు. ఈనెల 16న విజయవాడ అలంకార్ ధర్నా చౌక్‌లో జరగనున్న విద్యా ఆగ్రహ దీక్షను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగూర చరణ్ సాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అధ్యక్షులు శంకర్ మనోజ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బుగత రాజశేఖర్, నరేంద్ర చౌదరి సాయి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలన సామాన్యుడికి తీరని నష్టం

● పార్వతీపురంలో బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పార్వతీపురం: జగన్ రెడ్డి బాదుడులో సామాన్య ప్రజలకు తీరని నష్టం "జగన్ పోవాలి - చంద్రన్న రావాలి'' అని నియోజకవర్గ టీడీపీ నేత బొబ్బిలి చిరంజీవులు వ్యాఖ్యానించారు. శుక్రవారం పార్వతీపురం మండలం జిమ్మిడివలసలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలపై చెత్త పన్ను నుండి ఆర్టీసీ ఛార్జీలు పెంపు, కరెంట్ చార్జీలు పెంపు, నిత్యావసర సరుకుల ధరలు ఇలా అన్ని విధాలుగా ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. నాడు అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిన జగన్‌రెడ్డి... నేడు వాటిని అమలు చేయలేక ప్రశ్నించిన ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న చిరంజీవులు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులతో పాటు అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టపు వెంకట నాయుడు, పార్వతీపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొగ్గ మోహన్, టీడీపీ ప్రధాన కార్యదర్శి బోను దేవి, చంద్రమౌళి, పెదబొండపల్లి మాజీ ఎంపీటీసీ యాండ్రాపు చినరామినాయుడు, పుట్టూరు మాజీ ఎంపీటీసీ మూడడ్ల అప్పలనాయుడు, జిమ్మిడివలస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల నోటి కాడ కూడు లాగేస్తున్న జగన్‌రెడ్డి

● మండిపడ్డ మాదినేని ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం: పేదల నోటి కాడ కూడులాగడం దుర్మార్గమని మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్ర పార్టీ సూచన మేరకు మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఒక్కరోజు అన్నా క్యాంటీన్‌ను బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు కడుపునిండా భోజనం పెట్టాలన్న ఆశయంతో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం కార్యచరణ రూపొందించుకుంటున్న పాలక పక్షం మాత్రం ఆ కార్యక్రమాన్ని విధ్వంసం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జగన్ పాలనలో అల్లాడుతున్న అన్ని వర్గాల ప్రజలు

● చిలకలూరిపేటలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



చిలకలూరిపేట: రాష్ట్రంలో ప్రస్తుతం ఒక అసమర్ధ పరిపాలన సాగుతుందని, అన్ని వర్గాలు ఈ పాలనతో అల్లాడి పోతున్నాయని రాష్ట్ర మాజీ మంత్రి , రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలకలూరిపేట రూరల్ మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. మద్యం ధరలు, ఇసుక ధరలు, పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ చార్జీలు, అప్రకటిత విద్యుత్ కోతలపై గడపగడపకూ గ్రామ ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ అధ్యక్షత వహించారు. పార్టీ నేతలు ఇంటింటికి తిరిగి పెరిగిన ధరల కరపత్రాలు పంపిణీ చేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రాష్ట్రంలో భూముల ధరలు పడిపోయాయి. వ్యవసాయ భూముల ధరలు కూడా పడిపోయాయి. ఇలాంటి పరిణామాలతో వైసిపి వాళ్లు కూడా నష్టపోయారు. ఈ ప్రభుత్వ విధానాలతో పెరిగిన ధరలతో పేదవాడే నష్టపోయాడు. అలానే ఈ ప్రభుత్వంలో సుబాబులు ధరలు కూడా పతనమై సుబాబులు రైతులు తీవ్రంగా నష్టపోయారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో సుబాబుల్ ధర టన్ను 4,500 ఉంటే ఇప్పుడు కేవలం 1100 రూపాయలు మాత్రమే ఉంది. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడానికి 3000 రూపాయలు పెన్షన్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం 2500 రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు. ఈ మూడు సంవత్సరాలు కాలంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టలేకపోయాడు. వైసీపీలోని దళితులకు అన్యాయం జరిగితే తెలుగుదేశం పార్టీ వాళ్లకి సహాయం చేసి ఆదుకున్నా దాన్ని రాజకీయం చేస్తున్నారు. మంత్రి గారి ఆఫీస్ ముందు వాళ్ళ పార్టీ అభిమాని ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కప్పిపుచడానికి నేను పార్టీ మారుతున్నానంటూ నాపై దుష్ప్రచారం చేశారు. గతంలో 80 రూపాయలు ఉండే మందు ధర ఇప్పుడు 2000 చేశాడు. ఇసుక కావాలంటే స్థానిక మంత్రికి కప్పం కట్టాల్సిందే? అలానే స్థానికంగా గ్రావెల్ తోలుకోవాలన్నా మీ సొంత చేలో మీరు మట్టి తీసుకోవాలన్న ఇక్కడ ట్యాక్స్ కట్టాల్సిందే? జగన్ మోహన్ రెడ్డి బ్రాండ్ సిమెంట్ కొనాలన్న కొనే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు. సిమెంట్ ఒక్కొక్క బస్తాకి 480 రూపాయలు వసూలు చేస్తున్నారు. అన్ని పథకాలు రద్దు చేసి పేదవాడి బతుకు భారం చేశాడని ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కమ్మవారిపాలెం గ్రామ ప్రెసిడెంట్ చంద్ర శ్రీనివాసరావు, పంచాయతీ ప్రెసిడెంట్ చాపలమడుగు జగన్నాథం, గ్రామ మాజీ సర్పంచ్ మోషే, గ్రామ నాయకులు, గ్రామ మహిళలు మరియు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తి ప్రజలకే ఉంది: గద్దె రామ్మోహన్

● పేదలకు ద్రోహం చేసేలా వైసీపీ విధానాలు



విజయవాడ: పేదలకు అన్నం పెట్టి వారి కడుపునింపాలని తెలుగుదేశం చూస్తుంటే, ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేసి తప్పించుకోవాలని వైకాపా నాయకులు చూస్తున్నారని, దానికి అనుగుణంగానే పోలీసులు కూడా వ్యవహరిస్తూ చట్టాన్ని వైకాపా వారికి చుట్టంగా మార్చేశారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ విమర్శించారు. శుక్రవారం ఉదయం 12వ డివిజన్ సంజయ్ గాంధీ కాలనీలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శాసనసభ్యులు గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 300 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ పేరుతో చంద్రబాబు లక్షలాది మందికి అన్నం పెడితే వారి పొట్టకొట్టిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, ఒక్క అన్నా క్యాంటీన్ విషయమే కాకుండా ప్రతి దాంట్లో కూడా పేదలకు ద్రోహం చేసేలాగే వైకాపా వారి విధానాలు ఉన్నాయన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే గాంధీ కేసులో వైకాపా వారి అండ చూసుకుని ముద్దాయిలపై శిక్షలు పడనటువంటి సెక్షన్లతో నామమాత్రంగా ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి ముద్దాయిలకు రక్షణ కల్పిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయాన్ని నిర్ణయించేది ప్రజలేనని, గాంధీ హత్యాయత్నం ఘటనలో కూడా ప్రజలే సరైన తీర్పు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని గద్దె రామమోహన్ కోరారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా జగన్‌రెడ్డి పాలన : జీవీ



పల్నాడు: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు శుక్రవారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని కలిసి వినుకొండ నియోజకవర్గంలోని కొచ్చర్ల, గుమ్మనంపాడు గ్రామాల్లో జరిగిన సంఘటనలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం జీవీ ఆంజనేయులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందనీ పేర్కొన్నారు. ఒక్క అవకాశం అని ప్రజలు గెలిపించినందుకు. ఈ రోజు రాష్ట్రంలో పండగలు కూడా జరుపుకునే పరిస్థితి లేదనీ, ఫైర్ సర్టిఫికెట్ కావాలంటు, వినాయకుడి నిమజ్జనం మీద కూడా ఇన్ని నిబంధనల పెట్టడం సరికాదన్నారు. సిఎం అన్ని మతాలను సమానంగా చూడాల్సింది పోయి హిందూ మతాన్ని చిన్నచూపు చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో సుమారు 136 దేవాలయాలపై దాడులు జరిగితే ఇంతవరకు వాటిపై చర్యలు తీసుకోకుండా హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని, జగన్ ప్రభుత్వంలో వైసీపీకి ఒక రూల్, మిగతా వారికీ ఒకరూల్ అమలు జరుగుతుందని, వినాయక నిమజ్జనాలను కూడా రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నా వినుకొండ ఎమ్మెల్యే బోల్లా బ్రహ్మనాయుడు నియంతలగా వ్యవహరిన్నా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు.

# మైనర్ బాలకను అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి: వెంకటగిరి పట్టణంలో ఇటీవల మైనర్ బాలికను అత్యాచారం చేసి నిర్భయంగా బయట తిరుగుతున్న నిందుతులను కఠినంగా శిక్షించి ఆ మైనర్ బాలికకు న్యాయం చేయాలని వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి చక్రాల ఉషా, మట్టం శ్రావణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కౌసల్యమ్మ, పట్టణ అధ్యక్షులు గంగాధర్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజేశ్వరరావు మరియు, పార్లమెంట్ అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం: గన్ని వీరాంజనేయులు



ఏలూరు: శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని వేదింధింపులకు తాళలేక పురుగుమందు తాగి ఆత్మ హత్యకు పాల్పడిన వప్పల సాయిని ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ భాద్యులు బడేటి రాధాకృష్ణతో కలిసి గన్ని వీరాంజనేయులు పరామర్శించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అరాచకాలకు అంతే లేకుండా పోయిందని, అంబేద్కర్ రాజ్యాంగానికి బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులు సైతం వైసీపీ నేతలకు కొమ్ముకాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. నేడు టీడీపీ నేతల్ని టార్గెట్ చేస్తున్న ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని రాబోయో రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతను చైతన్య పరచడమే నిరుద్యోగ రణం యాత్ర ముఖ్యోద్ధేశం

- విశాఖలో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




విశాఖపట్టణం: నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన 'నిరుద్యోగ రణం' యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. సెప్టెంబరు 29న అనంతపురంలో ముగియనున్న యాత్రను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో ఇటీవల శ్రీకాకుళంలో ప్రారంభించారు. శుక్రవారం నిరుద్యోగ రణం యాత్ర వైజాగ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ... యువతను సీఎం జగన్ మోసగించారని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసేదాకా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా భయపడేది లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి యువతను చైతన్య పరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత, విశాఖ పార్లమెంటరీ నియోజవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండి బాబ్జి, భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యదర్శిలు లోడగల కృష్ణ, అరేటి మహేష్, బండారు అప్పల నాయుడు, రాష్ట్రనాయకులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపే అన్నా క్యాంటిన్‌లను ధ్వంసం చేయడం దుర్మార్గం : బొజ్జల సుధీర్ రెడ్డి

- శ్రీకాళహస్తిలో అన్నా క్యాంటీన్ నిర్వహించిన టీడీపీ శ్రేణులు



శ్రీకాళహస్తి: పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్‌లను ధ్వంసం చేయడం దుర్మార్గమని బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లపై వైసీపీ మూకల దాడిని ఖండిస్తూ శ్రీకాళహస్తిలో నిర్వహించిన అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. నాడు చంద్రబాబు పేదల ఆకలి తీర్చాలనే లక్ష్యంతో అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తే... జగన్మోహన్ రెడ్డి మాత్రం అన్నం పెడుతున్న వారిని పెట్టనివ్వక, తాను పెట్టక రాక్షసఆనందం పొందుతున్నాడుని అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి కళ్ళు తెరిచి అన్న క్యాంటిన్‌లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, పట్టణ, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఠాపురంలో ముంపుబారిన పడిన జగనన్న కాలనీలు



పిఠాపురం: జగనన్న కాలనీల్లో కొద్దిపాటి వర్షానికే పూర్తిగా ముంపుకు గురవుతోందని, ఎ.సి రూమ్‌లో ఉండే జగన్‌కు పేదల కష్టాలు ఏవిధంగా తెలుస్తాయని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశాచు. జగన్నన్న కాలనీలో ఉన్న ప్రజలు కానీ పొరపాటున కొండ కలువలో కాలుపెడితే అలా కొట్టుకుపోవడమేనని, అంతా బీభత్సంగా వరద నీరు ప్రవహిస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గొల్లప్రోలు నగర పంచాయితీకి 3 వేల అపార్ట్‌మెంట్‌లు

● జగన్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన వర్మ

తాము మంజూరు చేయడం జరిగిందని, వాటిని రద్దు చేసి కమిషన్‌ల కోసం ఎందుకు పనికి రాని భూములను వారి కార్యకర్తలకు కట్టబెట్టి పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ముంపుకు గురవుతున్న పొలంలో పట్టాలు కేటాయించడంతో అక్కడకి వెళ్ళడానికి కూడా దారిలేదన్నారు. ఏలేరు ఆధునీకరణకు రూ.140 కోట్ల తీసుకువచ్చి కొత్తపల్లి మండలం నాగులాపల్లిలో పనులు మొదలు పెడితే రద్దు చేయడం జరిగినదన్నారు. వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ కూడా జగన్ మీటింగ్‌లో మేమే తీసుకువచ్చామపి చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ముంపు బారిన పడకుండా ఉండాలని ముందస్తూ ఆలోచనతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు టీడీపీ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై గ్రామాల్లో చర్చ జరగాలి

● శ్రేణులకు ముత్తముల అశోక్‌రెడ్డి పిలుపు



గిద్దలూరు: ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం, కొమ్మునూరు పంచాయతీలోని వేములపాడు గ్రామంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రసూల్ అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ తెలుగుదేశం పార్టీ విధి విధానాలను మరియు నాడు తెలుగుదేశం హయాంలో గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు పక్కా గృహాలు అందించటం జరిగిందని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు త్రాగునీటి సమస్యలు పరిష్కరించటం జరిగిందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని నేడు ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న దోపిడీని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మునూరు పంచాయతీ సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ షేక్షావలి, మాజీ ఎంపీటీసీ వేములపాటి లింగయ్య, మాజీ సొసైటీ మెంబర్ పెద్ద బయ్యపురెడ్డి, ముక్కర భాస్కర్ రెడ్డి, 1వ వార్డు మెంబర్ షేక్ షమీర్, 9వ వార్డు మెంబర్ కర్నాటి రామకృష్ణ రెడ్డి, నల్లగుంట్ల వసంత రావు, కర్నాటి బ్రహ్మారెడ్డి, 6వ వార్డు మెంబర్ ఆవుల రాజగోపాల్ యాదవ్, చెన్నూరి అంకిరెడ్డి, వేమిరెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాల తరువాత పొన్నూరులో దొంగలు పడ్డారు

● పెందుర్తి శ్రీనివాస్ మండిపాటు



పొన్నూరు: నాలుగు దశాబ్దాల తరువాత పొన్నూరులో దొంగలు పడ్డారని పెందుర్తి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. టిడిపి సీనియర్ నేత, పొన్నూరు టిడిపి ఇన్‌ఛార్జి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాలతో పొన్నూరు మండల టిడిపి అధ్యక్షులు శ్రీ బండ్లమూడి బాబురావు నాయకత్వంలో "వెల్లలూరు" గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గనిపిశెట్టి రామకృష్ణ నేతత్వంలో పెరిగిన నిత్యావసరాల ధరలు, ఆధిక పన్నులు, కేంద్ర ప్రభుత్వ పదకం ఉచిత రేషన్ బియ్యం దోపిడీలకు నిరసనగా "జగన్ మోహన్ రెడ్డి బాదుడే బాదుడు" కార్యక్రమం నిర్వహించారు. పొన్నూరు టిడిపి పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ పొన్నూరు నాలుగు దశాబ్దాల తరువాత దోపిడీ దారుల చేతిలోకి వెళ్ళిందని దూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుటుంబం ఇప్పటి ఏడు సార్లు ప్రాతినిధ్యం వహించినా ఏనాడూ అవినీతి, ముఠాల దోపిడీ, మైనింగ్, లంచాలకు పాల్పడలేదన్నారు. కానీ నేడు అంతా అరాచక పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల వెంకటేశ్వరావు,సీనియర్ నాయకుడు బొర్రు రామారావు, పొన్నూరు పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బుడ్డా వెంకట శివమ్మ, ప్రధాన కార్యదర్శి వేజెండ్ల సామ్రాజ్యం, గ్రామ పార్టీ నాయకులు సోమరాజు సాంబశివరావు, పుప్పాల హరిబాబు, గూడపాటి కాళేశ్వరరావు, విక్కుర్తి సుబ్బారావు, సోదా రామబ్రహ్మం, నాగపర్తి పవన్ కుమార్, గనిపిశెట్టి సాంబశివరావు, కొండబ్రోలు కిషోర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పన్నుపోటు, అధిక ధరలతో ప్రజల్ని పీక్కుతింటున్నారు



నెల్లూరు: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితులు లేవని, ఒక వైపు పన్ను పోటు, అధిక ధరలు కారణంగా పేదలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ మండలం, కొత్త వెల్లంటి గ్రామంలో టీడీపీ నేతలు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి బాదుడే బాదుడు కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టిస్తున్నారనీ, నిరంకుశ విధానాలతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, ఇంత అరాచక పాలన ఎప్పుడు చూడలేదని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పి. పెంచలయ్య, బెల్లం శ్రీనివాసరెడ్డి, బెజ్జం పుల్లారెడ్డి, మారం వెంకటకృష్ణారెడ్డి, దగడ సీతారామరెడ్డి, కొప్పోలు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

● సత్యవేడులో టీడీపీ నేతల సమన్వయ కమిటీ సమావేశం



సత్యవేడు: ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామాల్లో ప్రజల మధ్య చర్చ జరిగేలా చూడాలని టీడీపీ అధ్యక్షుడు ఆర్.భాస్కర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అరాచకంపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జెడి రాజశేఖర్ పిలుపుమేరకు నాగలాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్ భాస్కర్ అధ్యక్షన నాగలాపురంలోని ఆర్.ఎం.ఆర్ కళ్యాణ మండపం నందు మండల తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస యాదవ్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రసాద్ రాజు, ఎంపిటిసి ప్రేమ సెల్వ, ఐటీడీపి అధ్యక్షుడు కే వెంకటేష్, సత్యవేడు నియోజకవర్గ మహిళా సోషల్ మీడియా ఇందు, బీసీ సెల్ అధ్యక్షుడు కొమరవెల్లి రెడ్డి, ఎస్సీ సెల్‌ఓ అధ్యక్షుడు శ్రీధర్, బి కే వీడు గ్రామ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, నందనం గ్రామ పార్టీ అధ్యక్షుడు జ్యోతి చెట్టి,వెల్లూరు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబు, రాజులకండిగా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రాజు, చిన్నప్పటి గ్రామ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ పార్వతి చెంప చెల్లుమనిపించే తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు



## ఒకరి ఆస్తులు తెలుసుకోవడానికి మీరెవరు?

చంద్రబాబు ఆస్తులపై విచారణ జరపాలన్న పిటిషన్ కొట్టివేత

ఒకరి ఆస్తులు తెలుసుకోవడానికి మీరెవరని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

హైకోర్టు అన్ని విధాలా ఆలోచించే పిటిషన్ కొట్టివేసిందన్న సుప్రీంకోర్టు

మీరు లేవనెత్తిన అంశంలో విలువ లేదని పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీంకో

# TV 9, NTV...
# మరీ ఇంత బానిసత్వమా?

అమరావతిపై సీఎం జగన్ కంటే... TV9, NTVలకే ఎక్కువ ద్వేషం ఉన్నట్లు ఉంది.
"అమరావతి పై వివాదాలు - వాస్తవాలు" అని ఒక పుస్తకం వస్తే...
రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాల నేతల సమక్షంలో దాన్ని ఆవిష్కరించారు.
అయితే ఈ 2 సంస్థలు కనీసం చిన్న వార్త కూడా వారి ఛానల్స్‌లో ఇవ్వలేదు.
అమరావతి అంటే ఈ 2 యాజమాన్యాలకు అంత వ్యతిరేకత ఎందుకు?
ప్రధాన ఛానల్స్‌గా చెప్పుకునే మీరు... కనీసం ప్రధాన అంశంపై రాసిన
ఒక పుస్తక ఆవిష్కరణపై ఒక 2 నిమిషాలు వార్త ఇవ్వలేని బానిసత్వం ఎందుకు?
ఇక మీరు మీడియా ఎలా అవుతారు?
మెరుగైన సమాజం, ప్రజా హితం అంటూ దిక్కుమాలిన నినాదాలు ఎందుకు?
అమరావతి కోసం నిత్యం నిలబడమని మిమ్మల్ని ఎవరూ అగడడం లేదు...
ఆ ఉద్యమంపై కవరేజ్ ఇవ్వాలని కూడా వాళ్లు మిమ్మల్ని కోరడం లేదు.
కానీ అత్యంత చర్చ ఉన్న రాష్ట్ర రాజధాని అంశంపై ఒక మీడియా సంస్థగా
కనీసం వార్త ఇవ్వలేని దుస్థితిలో మీరు ఉండడంపై
ఒకసారి ఆలోచన చేసుకోండి.
రేటింగ్‌లో శిఖరం అని చెప్పుకునే మీరు...
మీ చర్యల ద్వారా పాతాళానికి పడిపోయారు అని తెలుకోండి.

